తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శనివారం
11 అక్టోబర్ 2025
పేజీలు : 10
Follow :



విద్యార్థుల భవిష్యత్తుకు

## బంగారు బాట

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 10 (జనం సాక్షి ):**
ఏటీసీలో శిక్షణతో విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట పడుతుందని జిల్లా కలెక్టర్ రావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రం లోని హవేలి ఘనపూర్ మండలం లో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఐటిఐ ప్రిన్సిపల్ శ్రీనివాస్ తో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఏ. టి. సి సెంటర్ మొత్తం కలియ తిరిగి సౌకర్యాలను జరుగుతున్న వివిధ పనులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు, పెండింగ్లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. వివిధ కోర్సుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏటీసీలో ఉన్న అధునాతన మిషనరీ గురించి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏటీసీ శిక్షణ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును అందిస్తుందని కలెక్టర్ అభిప్రాయ పడ్డారు. ఈ సందర్శనలో కలెక్టర్ వెంట ఏటిసి సెంటర్ నిర్వాహకులు. సిబ్బంది పాల్గొన్నారు.

## అప్రమత్తంగా ఉండాలి



జిల్లా కలెక్టర్
విజయేందిర బోయి

2



అరుదైన శస్త్ర చికిత్సతో మహిళ గర్భం నుండి క్యాన్సర్ కణతి తొలిగింపు

2

నిర్ణీత సమయంలో

## సమాచారం

- జిల్లాలో సమాచార హక్కు చట్టం వారోత్సవాలు
- జిల్లాస్థాయి అధికారులకు వివిధ శాఖల పి. ఐ ఓ.లు, ఏ .పి. ఐ.ఓలకు ఓరియంటేషన్ ప్రోగ్రాం అవగాహన ఉంటే చాలు
- ఆర్.టి.ఐ చట్టం ద్వారా దరఖాస్తు దారునికి నిర్ణీత సమయంలో సమాచారం అందించాలి
- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

మెయిన్‌లో..



## వంతెన కొరకు కృషి చేస్తా

ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

2




## న్యాయమా.. ఆత్మహత్యా..?

- న్యాయం చేస్తారా..?
- ఆత్మహత్య చేసుకోవాలా..?
- 25 సంవత్సరాల నుంచి పోరాటం
- నాడు తండ్రి - నేడు కుమారుడు
- పురుగుల మందు డబ్బుతో కుటుంబం ఆందోళన



**కృష్ణ, అక్టోబర్ 10 (జనం సాక్షి):**
తమకు పరిహారం ఇచ్చి న్యాయం చేస్తారా..? లేక ఆత్మహత్య చేసుకోవాలా..?? తేల్చండి అంటూ పురుగుల మందు డబ్బుతో ఒక కుటుంబం ఆందోళనకు దిగింది. శుక్రవారం కృష్ణ మండలం గుడేబల్లూర్ గ్రామ శివారులో సత్యసాయి తాగునీటి నిర్మాణ కోసం, సర్వేనెంబర్ 191లో బుడ్డమోల పార్వతి చెందిన భూమిని 2001లో ప్రభుత్వానికి ఇచ్చారు. అనాడు తండ్రి పోరాటం చేశారు, నేడు కుమారుడు మహేష్ పోరాటం తెస్తున్నాడు.. అది 2000సం నుంచి 2019సం, వరకు సత్యసాయి ఎల్ ఎన్ టి వాళ్లు మెయింటెనెన్స్ ..మిగతా 2లో





## న్యాయం..? ఆత్మహత్య..?

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. 2019లో మిషన్ భగీరథ కి అప్పగించారు. ఇప్పుడు అది భారత్ మాలకు పోయింది.నష్టపోయిన బాధిత కుటుంబ కుమారుడు బుడ్డమోల చిన్న మహేష్ తెలిపారు.ఇప్పటికీ దాదాపు 25 సంవత్సరాలు అయింది. కానీ ఇంతవరకు తాసిల్దార్ కు అధికారులకు వినతి పత్రం ఇచ్చిన చేస్తామని చెబుతూ ఎలాంటి స్పందన లేదనీ తెలిపారు.దాంతో విసిగి పోయిన కుటుంబ సభ్యులు అందుకోసం శుక్రవారం సత్యసాయి పంప్ హౌస్ ముందు పురుగు మందుల డబ్బాతో ధర్నాకు దిగారు.తమకు న్యాయం చేయాలని కోరారు. అదే ఇప్పుడున్న సత్యసాయి పంప్ హౌస్ భారత్ మాలకు పోయింది.మాకు ఎలాంటి పరిహారం అందలేదని ఆవేదన వ్యక్తంచేశారు. పేదరికంలో ఉన్న కుటుంబాన్ని న్యాయం చేయాలని కోరారు.తమకు 50 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.సోమవారం వరకు ఉన్నతాధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని ఎస్ ఈ జగన్ మోహన్, హామీ ఇవ్వడంతో ఆర్డీవో ఆఫిస్ సతిష్,తహశీల్దార్ శ్రీనివాస్, అర్ ఐ , ఎస్సై నవీద్, ఎస్ ఐ సురేందర్ బాబు, మాజీ ఎంపిటిసి కొంకల వెంకటేష్, గ్రామ పెద్దల సమక్షంలో ఆందోళన విరమించారు. మంగళవారం వరకు తమకు న్యాయం జరగకపోతే మళ్ళీ ఆందోళనకు పూనుకుంటామని బుడ్డమోల చిన్న మహేష్ స్పష్టం చేశారు.

## వంతెన కొరకు కృషి చేస్తా



గట్టు,అక్టోబర్ 10 ( జనంసాక్షి) : గద్వాల నియోజకవర్గం గట్టు మండలం చిన్నోని పల్లి రిజర్వాయర్ పరిశీలనలో బోయిలగుడం, చిన్నోనిపల్లి గ్రామాలకు సంబంధించిన వాగు ను పరిశీలించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి రైతులతో మాట్లాడుతూ ఈ పరిశీలనలోబోయలగూడెం,చిన్నోనిపల్లి అంతం పల్లి, లింగాపురం గ్రామాల నుండి ఐజకు వెళ్ళుటకు రోడ్డుకు మధ్యన ఉన్న వాగుపై బ్రిడ్జి నిర్మాణం కొరకు గ్రామాలకు సంబంధించిన రైతులు ప్రజలు రాకపోకలు ఇబ్బందులకు గురి కావడంతో గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు బ్రిడ్జి నిర్మాణం చేయడానికి త్వరలోనే సీఎం గారి దృష్టికి తీసుకువెళ్లి బ్రిడ్జి నిర్మాణం చేసే విధంగా కృషి చేయడం జరుగుతుంది అని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, నాయకులు చంద్రశేఖర్ రామాంజనేయులు, రైతులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైనవిత్తననం - రైతన్నకు నేస్తం



రేగోడ్, అక్టోబర్10 (జనంసాక్షి): మెదక్ జిల్లా రేగోడ్ మండలములోని చౌదర్‌పల్లి గ్రామంలో శుక్రవారం నాడు నాణ్యమైన విత్తనం -రైతన్నకు నేస్తం కార్యక్రమంలో భాగంగా జిల్లా నోడల్ అధికారి శాస్త్రవేత్త కే.రాహుల్ విశ్వకర్మ వరి పంటకి సంబంధించి ఎంటీయు - 1010 రకాన్ని పరిశీలించడం జరిగింది.ఈసందర్భంగా శాస్త్రవేత్త రైతులతో మాట్లాడుతూ ఈ నాణ్యమైన విత్తనంతో పంటలు సమృద్ధిగా పండించి తద్వారా దేశ సమగ్ర అభివృద్ధికి తోడ్పడాలని మహోత్తర లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం మరియు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సంయుక్తంగా ప్రతి మండలంలో ప్రతి రెవెన్యూ గ్రామానికి విత్తన కిట్లు అందజేయడం జరిగిందని తెలిపారు.ఈ నాణ్యమైన విత్తనాలను రైతులు తమ పొలాల్లో పండించి తద్వారా పండిన విత్తనాల్ని ఇతర రైతులకు చేరవేసేలా చేయడం ముఖ్య ఉద్దేశ్యమని ఇది విత్తన లభ్యతను పెంచడమే కాకుండా నాణ్యమైన విత్తనంపై అవగాహన కల్పించుటకు దోహదపడుతుం దన్నారు. రైతులకు అవసరమైన సూచనలు మరియు సమస్యలకు సత్వరమే పరిష్కారం లభిస్తుందని, వరి పంటలో సమగ్ర చీడపీడల యాజమాన్యం, ఈ మాసంలో చేపట్టాల్సిన వ్యవసాయ పనుల గురించి రైతులకు వివరించారు. వ్యవసాయ విస్తరణ అధికారి భూలక్ష్మీ, తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం యంగ్ ప్రొఫెషనల్-1 శ్రీకాంత్, ఉషయ్య, బోయిని పెంటయ్య పాల్గొన్నారు.

# నిర్ణీత సమయంలో సమాచారం

**మహబూబ్ నగర్ బ్యూరో, అక్టోబర్10 (జనం సాక్షి ):** ప్రభుత్వ అధికారుల పనితీరులో పారదర్శకత , జవాబుదారీతనాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో రూపొందించిన సమాచార హక్కు ఆర్ టి ఐ చట్టం, 2005 పైన జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులందరు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ విజయేంది ర బోయి అన్నారు. అక్టోబర్ 5 నుండి 12 వరకు గ్రామ, మండల, జిల్లా స్థాయి లో నిర్వహిస్తున్న సమాచార హక్కు చట్టం వారోత్సవాలలో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి లో అన్ని శాఖల అధికారులకు, పౌర సమాచార అధికారులు, సహాయ పౌర సమాచార అధికారులకు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధ్యక్షతన ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. ఈ చట్టం ద్వారా పౌరులకు సాధికారత కలిగిందని అధికారులు ఎలా పనిచేస్తున్నారో తెలుసుకునే హక్కు పౌరులకు లభించిందన్నారు.సమాచార హక్కు చట్టం రావటానికి ఎంతో పోరాటం జరిగిందని, రామన్ మెగసెసే అవార్డ్ గ్రహీత సామాజిక వేత్త సందీప్ పాండే,మాజీ ఐ. ఏ.ఎస్ అధికారిణి అరుణా రాయ్ లాంటి వారు ఎందరో కృషి చేశారని అన్నా ప్రభుత్వ కార్యకలాపాలలో పారదర్శకతను తీసుకురావడం, ప్రభుత్వ అధికారులు తమ చర్యలకు జవాబుదారీగా ఉండేలా చేసిన ఈ చట్టం పట్ల అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉన్నప్పుడే దరఖాస్తు దారుడు కోరిన సమాచారాన్ని సరైన విధంగా, నిర్ణీత గడువులో ఇవ్వగలుగుతారన్నారు. ఆర్‌టిఐకి సంబందించిన దరఖాస్తు లని నిర్ణీత వ్యవధిలో సమాచారం అందించాలని, అదే విధంగా అప్పీల్ దరఖాస్తులు కూడా సమాచారం అందించాలని అన్నారు. కలెక్టర్ కార్యాలయం నుండి వివిధ శాఖలకు పంపించిన ఆర్ టి. ఐ దరఖాస్తులు కొన్ని శాఖలలో పెండింగ్ లో నున్నట్లు, సమాచారం వెంటనే దరఖాస్తు దారునికి అందించి కలెక్టర్



కార్యాలయం లు కాపీ పంపించాలని అన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పౌర సమాచార అధికారి, సహాయ పౌర సమాచార అధికారి, అప్పిలేట్ అధికారులు ఈ చట్టం లో పొందుపరిచిన ప్రతి అంశం పైన అవగాహన ఉంటే... ప్రతీ దరఖాస్తుకి సమాధానాన్ని ఇవ్వడం సులబమన్నారు ఎప్పటికప్పుడు అధికారులు వారి క్రింది స్థాయి సిబ్బంది కి చట్టం మీద అవగాహన కలిగించే కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ఈ సమావేశం లో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, అన్ని శాఖలకు సంబంధించిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# నీటి ప్రవాహాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

జడ్చర్ల, అక్టోబర్ 10 (జనంసాక్షి): చెరువులు, వాగులు నిండి ప్రవహిస్తున్నప్పుడు నీటి ప్రవాహాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు.మండల పరిధిలోని కిష్టారం గ్రామం నుండి అంబటాపూర్ వెళ్లే దారిలో పోతిరెడ్డి చెరువు అలుగు పారి ఆ నీటి ప్రవాహంలో గురువారం అంబటాపూర్ గ్రామానికి చెందిన తానేం బాలయ్య, రాములమ్మ దంపతులు గల్లంతయిన ప్రాంతాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సందర్శించారు. బాలయ్య దంపతులు కిష్టారం నుంచి అంబటాపూర్ కు నడిచి వెళ్తున్న క్రమంలో పోతిరెడ్డి చెరువు అలుగు పారి ప్రవహించే నీటి ప్రవాహంలో చిక్కుకొని గురువారం సాయంత్రం గల్లంతయినారు. ఎస్.డి.ఆర్.ఎఫ్ సభ్యుల బృందం 15 మంది వారి కోసం గురువారం నుండి గాలింపు చర్యలు చేపట్టారు. జిల్లా అగ్నిమాపక అధికారి కిషోర్ ఆధ్వర్యంలో చేపట్టిన గాలింపు సహా చర్యలను కలెక్టర్ పర్యవేక్షించారు. చెరువు ప్రవహించే ప్రాంతం సుమారు 5 కిలోమీటర్ల దూరాన్ని కలెక్టర్ మోటర్ సైకిల్ పై పయనించి ఎస్.డి.ఆర్.ఎఫ్ చర్యలను పరిశీలించారు. బాలయ్య కుటుంబ సభ్యులతో మాట్లాడి వారిని పరామర్శించారు. వారికి ప్రభుత్వ పరంగా వచ్చే సహాయం అందించనున్నట్లు కలెక్టర్



తెలిపారు. కిష్టారం నుండి అంబటాపూర్ వెళ్లే మార్గ మధ్యంలో మంజూరైన రోడ్డు పనులు చేపట్టి లో లెవెల్ కాజ్ వే స్థానంలో హై లెవెల్ కాజ్ వే బ్రిడ్జి నిర్మించాలని గ్రామస్తులు కలెక్టర్ ని కోరారు. ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని పంచాయతీరాజ్ డి.ఈని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీవో నవీన్, తాహాసిల్దార్ నరసింహా రావు తదితరులు పాల్గొన్నారు.

## యువత నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

### ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్10 (జనం సాక్షి ): మారుతున్న కాలానికి అనుగుణంగా యువత నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ నగరంలోని శిల్పారామం లో నిర్మాణ్ ఓ ఆర్ జి మరియు ఇన్ఫోసిస్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా కార్యక్రమానికి ఆయన అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువతకు నైపుణ్యంతోపాటు నాణ్యతను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక సాంకేతిక కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యువత ఉపాధి అవకాశాల కల్పనకు ఆధునిక సాంకేతికతతో కూడిన పరిజ్ఞానం చాలా అవసరమని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా యువత నైపుణ్యాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేశారు. స్థానికంగా ఉద్యోగ అవకాశాలు లభించాలంటే, స్థానికంగా మన పిల్లలకు మంచి నైపుణ్య శిక్షణ ఇప్పించాలని తద్వారా వారికి వివిధ పేరెన్నిక గల కంపెనీలలో ఉపాధి అవకాశాలు లభిస్తాయి అని చెప్పారు. టాస్క్, అమరరాజా ,సెట్విన్ సంస్థ లలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేశారని, అన్ని విధాలా వారికి సహాకారం అందిస్తున్నామని చెప్పారు. అలాగే మహబూబ్ నగర్ ఫస్ట్ ఆధ్వర్యంలో 1000 మంది మహిళలకు వివిధ కోర్సుల్లో ఇప్పటికే నైపుణ్య శిక్షణ అందించినట్లు ఆయన చెప్పారు. ప్రభుత్వ మరియు ప్రైవేటు రెండు కలిసి పనిచేస్తేనే ఉద్యోగాలు సృష్టించగలమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, చర్ల శ్రీనివాసులు, శ్రీనివాస్, శివ నవత కనికె పాల్గొన్నారు.



## విద్యుత్ ప్రమాదంలో ఎద్దు మృతి

### ఒకరికి తప్పిన ప్రమాదం



న్యాల్ కల్, అక్టోబర్ 10, (జనం సాక్షి) : విద్యుత్ ప్రమాదంతో ఓ ఎద్దు మృతి చెందగా.. మరో వ్యక్తికి తృటిలో ప్రాణాపాయం తప్పిన సంఘటన మండలంలోని ముంగి గ్రామంలో చోటు చేసుకుంది. బాధిత రైతు గొల్ల నిరంజన్, గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం.. మండలంలోని ముంగి గ్రామానికి చెందిన రైతు గొల్ల నిరంజన్ సోదరుడు గొల్ల పాండు.. శుక్రవారం ఉదయం రెండు ఎద్దులు, ఒక గేదెను గ్రామ శివారులోని దత్తారెడ్డి వ్యవసాయ పొలం వద్ద మేపుతుండగా.. సాయంత్రం ఉన్నట్టుండి విద్యుత్ ప్రమాదానికి గురైంది. ఘటనా స్థలంలోనే రూ:1.20 లక్షల విలువ చేసే ఎద్దు మృతిచెందగా.. మరో ఎద్దు, పాడి గేదే, మేపుతున్న వ్యక్తికి తృటిలో ప్రాణాపాయం తప్పింది. విద్యుత్ ప్రమాదంతో ఎద్దు మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న విద్యుత్ అధికారులు, పశు వైద్య సిబ్బంది పరిశీలించారు. రూ:1.20 లక్షల విలువ చేసే ఎద్దు మృతి చెందడంతో నష్టపోయామని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు కోరారు.

# అబద్ధాలు మోసాలకు కేర్ ఆఫ్ కాంగ్రెస్

కాంగ్రెస్ మూల్యం చెల్లించుకోక తప్పదు
హైడ్రా లింక్ తో జూబ్లీ హిల్స్ పోటీకి ఎంఐఎం దూరం
ఎవరితో కలవాల్సిన అవసరం బిజెపికి లేదు
బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నామాజీ




**నారాయణపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 10 (జనం సాక్షి):**
అబద్ధాలు, మోసాలకు కేర్ ఆఫ్ కాంగ్రెస్ అని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యుడు నాగురావు నామాజీ కాంగ్రెస్ పై విరుచుకుపడ్డారు. శుక్రవారం నారాయణపేట ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన బిజెపి రాష్ట్ర నాయకులు కే.రతంగ్ పాండు రెడ్డి, జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్,కోశాధికారి సిద్ది వెంకట్ రాములు, మీడియా ఇంఛార్జి కిరణ్ దగే,జేపీసీ వెంకటయ్య తో కలిసి మాట్లాడుతు ప్రజలను మోసం చేయడం అబద్దాలు చెప్పడం కాంగ్రెస్ పార్టీ నైజం అని అన్నారు.ఇప్పుడు కపట ప్రేమ వలకబోస్తు 42 శాతం బిసి రిజర్వేషన్ల పేరుతో బిసిలను మోసం చేసిందని అన్నారు. బిసి రిజర్వేషన్ల పట్ల కాంగ్రెస్ పార్టీ కి ఎలాంటి చిత్తశుద్ధి లేదని జి ఓ 9 నీ కోర్టు కొట్టి వేయడంతో మరోసారి మోసం బయట పడిం దన్నారు. నిజంగా బిసిలకు రిజర్వేషన్లు కల్పించా లని చిత్తశుద్ధి ఉంటే పకడ్బందీగా ప్రకటిం చాలన్నారు. అసెంబ్లీ తీర్మానం చేసి గవర్నర్ కు పంపిన బిల్లుపై గడువు ముగియకుండా గవర్నర్ నిర్ణయం కోసం ఎదురు చూడకుండా 42 శాతం బిసి రిజర్వేషన్లను ఎలా ప్రకటిస్తారని ప్రశ్నించారు. ఎలాగో ఎవరైనా కోర్టుకు వెళతారు జి ఓ ను కోర్టు కొట్టివేస్తే నెపాన్ని ఇతరులపై నెట్టాలనే కాంగ్రెస్ కుట్ర స్పష్టంగా కనిపిస్తుందన్నారు.సి ఎం రేవంత్ రెడ్డి అబద్దాలు మోసాలతో పదవిని కాపాడుకుంటు న్నారు. అని విమర్శించారు.బిసిల పట్ల ఎలాంటి చిత్తశుద్ధి లేదని అన్నారు.బిజెపి 42 శాతం రిజ ర్వేషన్లకు సంపూర్ణ మద్దతు ఇచ్చిందని అన్నారు. కేవలం కోర్టు కొట్టి వేయడంతో కాంగ్రెస్ బండారం బయట పడడంతో నెపాన్ని బిజెపి,బి ఆర్ ఎస్ ల పై నెడుతున్నారు అని మండిపడ్డారు.కానీ బిజెపికి ఎవరితో కలవాల్సిన అవసరం లేదు అని స్పష్టం చేశారు.కాంగ్రెస్ బిఆర్ఎస్ కలిసి బిసిలను మోసం చేశాయన్నారు. అంతే కాకుండా జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో ఎంఐఎం పోటీ చేయక పోవడంలో రెండు పార్టీల మధ్య ఉన్న ఫెవికాల్ బందం ప్రజలు గుర్తుస్తున్నారు అని అన్నారు.ఎం ఐ ఎం హైడ్రా భయంతో పోటీ చేయడం లేదని విమర్శించారు.కానీ హామీలు విధ్వరించి బిసి లను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ రానున్న ఎన్నికల్లో మూల్యం చెల్లించుకోక తప్పదనీ హెచ్చరించారు. ప్రజలు కాంగ్రెస్ కుటిల రాజకీయాలను గుర్తించి బుద్ధి చెప్పాలని కోరారు.

## చైతన్య యువజన సంఘం అధ్యక్షుడిగా తెప్ప భాస్కర్




– అధ్యక్షుడు ఉపాధ్యక్షుడిని సన్మానిస్తున్న సంఘ సభ్యులు

**రేవల్లి, అక్టోబర్ 10 (జనంసాక్షి) :** రేవల్లి మండలంలోని తల్పునూర్ గ్రామంలో గల చైతన్య యువజన సంఘం ఎన్నికలు పోటాపోటీగా నిర్వహిం చారు. శుక్రవారం నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు తెప్ప భాస్కర్ ప్రత్యర్థి పై 17 ఓట్ల మెజార్టీతో గెలుపొందాడు. ఈ ఎన్నిక ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహిస్తారు. సంఘం 35 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేశారు. గత రెండు సంవత్సరాలుగా సంఘానికి సేవలు అందించినటువంటి మాజీ అధ్యక్షులు అనెమోని సురేష్, ఉపాధ్యక్షులు ఎండి. ఖాజా ను సంఘ సభ్యులు శాలువాతో సన్మానించారు. పోటీలో గెలిచిన భాస్కర్, ఏకగ్రీవంగా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన ఎండి. రఫిక్ ను సంఘ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో చైతన్య యువజన సంఘ సభ్యులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## విద్యార్థులతో జిల్లెల్ల ఆదిత్య రెడ్డి జన్మదిన వేడుకలు



**రేవల్లి, అక్టోబర్ 10 (జనంసాక్షి) :** గోపాల్ పేట్ మండలం జయన్న తిరుమలాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో వనపర్తి నియోజకవర్గ యువ నాయకుడు, ఏఐసిసి నేషనల్ హెడ్ హెల్త్ కేర్ ప్రొఫెషనల్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి జన్మదిన వేడుకలను గోపాల్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ జిల్లెల ప్రవీణ్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులతో కేక్ కట్ చేయించి విద్యార్థులకు పంచారు. రాజకీయ పదవులలో ఉన్నత పదవులు అధిరోహించి నిరుపేద ప్రజలకు అందుబాటులో ఉంటూ, నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు . ఈ కార్యక్రమంలో గోపాల్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ జిల్లెల ప్రవీణ్ రెడ్డి, జయన్న తిరుమలాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొజ్జయ్య, లోకేష్ రెడ్డి, పర్వతాలు, బాలీశ్వర్, కృష్ణయ్య, కావలి అంజి తదితరులు పాల్గొన్నారు.

# బిసి లపై అన్ని పార్టీల కుట్ర

- బిసి రిజర్వేషన్లు కేంద్ర ప్రభుత్వం 9.షెడ్యూల్లో చేర్చేంతవరకు పోరాడుదాం
- బీసీఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామాంజనేయులు



నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10(జనం సాక్షి): బిసిల పై అన్ని పార్టీలు కుట్ర చేశాయని కేంద్ర ప్రభుత్వం 9 షెడ్యూల్ లో చేర్చే వరకు ఐక్యంగా ఉద్యమించాలని ఒక ప్రకటనలో బిసి ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు రామాంజనేయులు పేర్కొన్నారు.హైకోర్టు 42 శాతం రిజర్వేషన్ల వ్యతిరేకంగా ఆరు వారాల పాటు స్టే ఇవ్వడం అంటే తెలంగాణలో ఉన్న బీసీల మనోభావాలను వాళ్ల యొక్క ఆర్థిక సామాజిక రాజకీయ ప్రయోజనాలను అన్నింటిని కూడా దెబ్బ తీయడం కుట్రలో భాగమేనని అన్నారు.ఎందుకంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీలు ఆమోదం తోటి అటు రాష్ట్రపతి ఇటు గవర్నర్ కు ప్రతిపాదనలు పంపి మరి ఎన్నికలలో పోవాలని చెప్పి 42. శాతం.రిజర్వేషన్లు జీవో విడుదల చేసిందన్నారు. ఈ జీవో కు వ్యతిరేకంగా రెడ్డి జాగృతి అనేవాళ్లు హైకోర్టుకు పోవడం తోటి మెజార్టీ ప్రజల ప్రయోజనాలకు వారి యొక్క ఆలోచనలకు. న్యాయ దేవత కళ్ళకు గంతలు కట్టుకున్నట్లు మెజార్టీ ప్రజలకు వ్యతిరేకంగా స్టేఇవ్వడం. గ్రామీణ ప్రాంతాలలో బీసీలకు ఉన్నత వర్గాలకు మధ్య అంతర్గత యుద్ధానికి దారి చూపే విధంగా ఉందనీ అన్నారు. మరి ఇది తెలంగాణ సమాజానికి మంచిది కాదు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాశ్వత పరిష్కారం వెతకాల్సిన అవసరం ఉందన్నారు. ఎందుకంటే తమిళనాడు గాని 69 శాతం రిజర్వేషన్లు విషయంలో 9వ షెడ్యూల్ పెట్టి రాజ్యాంగ సవరణ ద్వారానే సాధ్యమైందని అన్నారు. ఆ విషయాలను బీసీ సంఘాలుగా చెప్పినం ఇవన్నీ పెడచెవిన పెట్టి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక జీవో తెచ్చి న్యాయం చేస్తామని అక్టోబర్ 9 నోటిఫికేషన్ విడుదల చేసి మోసం చేసిందనీ అన్నారు. ముఖ్యమంత్రికి చిత్త శుద్ధి అనేది ఉంటే. రాష్ట్రంలో ఉన్నఅన్ని బీసీ సంఘాలను కలుపు కొని కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి వచ్చే విధంగా ఆలోచన చేయాలనీ కానీ సి ఎం. కాంగ్రెస్ పార్టీ వ్యక్తిగతం గా నిర్ణయం తీసుకొని వారు చేసిన తప్పులను ప్రజల మీద రుద్దడం సరి కాదని అన్నారు. నోటిఫి కేషన్ ఇవ్వడం అనేది ప్రత్యేక జీవో తీసుకురావడం అనేది తీసుకొచ్చిన తర్వాత కోర్టులు కొట్టేయడం చాలా బాధాకరం అన్నారు. 9వ షెడ్యూల్ పెడితేనే రక్షణ ఉంటుంది. రాజ్యాంగ రక్షణ లేనిది ఏది సాధ్యం కాదు అన్నారు.గతంలో బీహార్ గాని. మహారాష్ట్రలో ఇదే పరిస్థితి జరిగింద న్నారు. బీసీలకు శాశ్వత పరిష్కారం కావాలి ఈ రాజ్యాంగంలో రక్షణ చట్టం బీసీలకు రావాలి. ఇది పార్లమెంట్లో బిల్లు పొందిన తర్వాతనే న్యాయం జరుగుతుందన్నారు. మాకంటే తక్కువగా ఉన్న వాళ్లకు ఈ డబ్ల్యుఎస్ రిజర్వేషన్లు ఇచ్చినప్పుడు. 56 శాతం పైగా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు ఒక చట్టం తేవడం వల్ల నష్టం లేదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రంలో ఉన్న ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

అన్ని రకాల పంటలకు

# బీమా సౌకర్యం కల్పించాలి



మక్తల్, అక్టోబర్ 10 (జనంసాక్షి) : అన్ని రకాల పంటలకు రైతు ఆధారిత బీమా సౌకర్యం కల్పించాలని సామాజిక కార్యకర్త హెచ్.నర్సింహ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు లేనిదే రాజ్యం లేదు. రైతే దేశానికి వెన్ను ముక అని గొప్పలు చెప్పే నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు ఒక్క సారి గ్రామాలకు వెళ్లి వారి కుటుంబాలను, పొలాల్లో వేసిన పంటలు చూడండి అప్పుడు వారి పరిస్థితి ఎలాగుందో అర్థం అవుతుంది.ఆరుగాలం కష్టపడి పంటలు పండిద్దాం అంటే పంట నష్టం ఏరూపంలో వస్తుందోనని దినదినం గండముల గడుపుతున్నారు.విత్తనాలు నాటినప్పుడు వర్షాలు సరి అయిన సమయంలో రాకపోతే మొల కెత్తవు, ఒకవేళ మొలకెత్తిన వర్షాలు పక్షం రోజులు పడకపోతే వాడిపోతాయి. అన్ని తట్టుకొని పూత , పిందె దశకు వచ్చినప్పుడు అధిక వర్షాలు కురిస్తే పూత, పిందె రాలి అపార నష్టం కల్గుతుంది.మిగిలిన పూత, పిందె పంట చేతికి వచ్చే సమయంలో మళ్ళీ వర్షాలు పడితే పంటల దిగుబడి పూర్తి గా పడిపోతుంది. పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే అవకాశం లేదు.చివరకు పండిన కొద్ది పంట అమ్ముకుందామని మార్కెట్ కు తీసుక పోతే అనేక కారణాలు చెప్పి దళారులు మోసం చేస్తున్నారు అని తెలిపారు. ఈ సంవత్సరం రైతుల పరిస్థితులు పైన పేర్కొన్న విధంగా ఉన్నాయి.కావున ప్రజా ప్రతినిధులు,సంబంధిత అధికారులు, మంత్రులు అందరూ క్షేత్ర స్థాయి పంటలు పరిశీలించి ముఖ్యమంత్రి దృష్టికి రైతుల కష్టాలు, నష్టాలు తీసుకొని పోయి పంట నష్ట పరిహారం ఇప్పించే విధంగా కృషి చేయాలి.దానితో పాటు ప్రకృతి వైపరీత్యాలు, తుపానులు, అతివృష్టి, అనావృష్టి మరియు వాతావరణ పరిస్థితుల వలన పంట నష్ట పరిహారం జరిగితే రైతును ఆదుకోవడం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాది రిగా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రత్యేక బీమా పథకం పెట్టి రైతులను ఆదుకోనట్లు తెలంగాణ ప్రభుత్వం కూడా గ్రామ యూనిట్ గా రైతు ఆధారిత బీమా పథకాలు ప్రవేశ పెట్టి రైతులను ఆదుకోవాలని, పండించిన పంటలకు మద్దతు ధర ఇవ్వాల న్నారు. ఈ సంవత్సరం అధిక వర్షాల కారణంగా పత్తి పంట పూర్తిగా నష్టపో యింది. ఇలాగే వర్షాలు పడితే కంది పంట కూడా పూత దశలో ఉంది కావున పూత మొత్తం రాలుతుంది మరియు వరి పంటలు పొట్ట దశలో ఉన్నవి కావున వరి పంటలు అన్ని కూడా అడ్డం పడి వడ్లు తాలు మరియు మొలకలు వచ్చే పరిస్థితి ఉంది అని అన్నారు.కావున ప్రభుత్వం స్పందించి పంట నష్టపోయిన రైతులకు ఖచ్చితంగా నష్టపరిహారం చెల్లిస్తేనే రైతులకు కొంత అండ ఉంటుం దని లేకపోతే అప్పుల బాధలు తట్టుకోలేక ఆత్మహత్యలు పెరిగే అవకాశం ఉన్నాయని సామాజిక కార్యకర్త హెచ్.నర్సింహ ఆవేదన వ్యక్తం చేశారు.

## 16న ఉచిత కంటి చికిత్స శిబిరం



**నాగర్ కర్నూల్, అక్టోబర్ 10(జనంసాక్షి):** జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యం లో నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీ, రామకృష్ణ టాకీస్ రోడ్డులో గల శోభ ఆప్టికల్ లో ఈ నెల 16న గురువారం నాడు ఉదయం 9గంటలకు ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు రిటైర్డ్ అప్తాలమిక్ ఆఫీసర్ బి.శివారెడ్డి తెలిపారు. ఈ శిబిరంలో రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి, క్యాటరాక్ట్ పొరగల వారిని ప్రత్యేక అంబులెన్స్ ద్వారా లయన్ రాంరెడ్డి కంటి ఆసుపత్రి, ఎనుగొండ, మహబూబ్ నగర్ కి పంపించి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించ నున్నట్లు తెలిపారు. రోగులకు ప్రభుత్వ ఆస్పత్రిలో ఉచితంగా రక్తపరీక్షలు, సాధారణ పరీక్షలు, ప్రతిరోజు నిర్వహిస్తారని తెలిపారు. శిబిరానికి వచ్చే ముందు ఆధార్ కార్డు, ఓటర్ కార్డ్, లేదా రేషన్ కార్డ్ జిరాక్స్ కాపీని వెంట తెచ్చుకోవాలని సూచించారు.మరిన్ని వివరాలకు 9440454284, 8106333324 నెంబర్ లలో సంప్రదించాలని కోరారు.

## పుట్టినరోజు సందర్భంగా వీధి దీపాలు ఏర్పాటు



**రాజాపూర్, అక్టోబర్ 10(జనంసాక్షి) :** మండల బీజేపీ అధ్యక్షుడు ఆనంద్ పుట్టినరోజు సందర్భం గా మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర మూడు ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేశారు. ఆసుపత్రి దగ్గర డ్రైనేజిని కూడ శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ నాయకులు వనపర్తి నర్సింలు, మండల అధ్యక్షుడు ఆనంద్, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## కల్వకుర్తి సత్యసాయి మందిర్ ప్రారంభోత్సవంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

### మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్. మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్



**కల్వకుర్తి అక్టోబర్ 10 (జనం సాక్షి)** : కల్వకుర్తి నియోజకవర్గం కల్వకుర్తి పట్టణంలోని సత్యసాయి సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో భగవాన్ శ్రీ సత్యసాయి నూతన ఆలయం మరియు మందిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు నిరంజన్ రెడ్డి మాజీ శాసనసభ సభ్యులు జైపాల్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యం తో కలిసి పాల్గొన్న ఉప్పల వెంకటేష్ వెంకటేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాచోటి శ్రీశైలం, మాజీ మార్కెట్ చైర్మన్ విజయ్ గౌడ్, మాజీ జడ్పిటిసి నరసింహ, దారమోని గణేష్, సుశీల, వహీద్ శేఖరగౌడ్, శ్రీనివాసులు, రవి, జ్యోతయ్య, వెంకటయ్య, దేవయ్య, కృష్ణ, ఖాజా, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## దివ్యాంగునికి వీల్ చైర్ అందజేత



**చిన్నశంకరంపేట, అక్టోబర్ 10 (జనం సాక్షి)** : సానీక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్ ఎఫ్ డబ్ల్యు ఎన్ జీ ఓ వెంకటమురళి, రోటరీ క్లబ్ కాచిగూడ వారి సహకారం తొ చందాపూర్ కు చెందిన దివ్యాంగుడు దివ్యాంగుడు వడ్ల సాయి ప్రసాద్‌కు వీల్ చెర్ అంద చేశారు. అలాగే వారికి కావాల్సిన సహకారాలు అందివ్వడానికి మా వంతు కృషి చేస్తామని డాక్టర్ డి శివ అన్నారు.ఈ కార్యక్రమం లో సానీక్ష ఫౌండేషన్ అధ్యక్షులు శివ,గాంధీ హాస్పిటల్ వైద్య విద్యార్థులు సానీక్ష ఫౌండేషన్ సభ్యులు రాందాస్, రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ నీటి సరఫరా తాత్కాలికంగా నిలిపివేత

## ఈఈ,మిషన్ భగీరథ విజయలక్ష్మి

**సంగారెడ్డి, అక్టోబర్ 10 (జనం సాక్షి)** : సంగారెడ్డి జిల్లా పరిధిలోని మునిపల్లి, కోహీర్, ఝరాసంఘం, జహీరాబాద్, మొగుడంపల్లి, కంది, సదాశివపేట, కొండాపూర్, తెల్లాపూర్ మున్సిపాలిటీ, పటాన్‌చెరు మండలాల ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా సరఫరా అయ్యే రక్షిత మంచి నీటిని మరమ్మత్తుల కారణంగా తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు మిషన్ భగీరథ ఈ ఈ విజయలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సింగూరు ఆనకట్ట వద్ద ఉన్న బూసరెడ్డిపల్లి 100 ఎంఎల్డీ నీటి శుద్ధి కర్మాగారంలో అత్యవసర మరమ్మత్తు పనులు జరుగుతున్నందున, శనివారం (11 అక్టోబర్) మధ్యాహ్నం 12 గంటల నుండి ఆదివారం (12 అక్టోబర్) సాయంత్రం 8 గంటల వరకు రెండు రోజులపాటు మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా నిలిపి వేయనున్నట్లు తెలిపారు. అందువల్లన సంబంధిత మండలాల ప్రజలందరూ వారి అవసరాలకు సరిపడా నీటిని ముందుగానే నిల్వ చేసుకోవాలన్నారు. ఆయా మండలాల ప్రజలు మిషన్ భగీరథ సిబ్బందికి సహకరించవలసిందిగా మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఈ.ఈ విజయలక్ష్మి విజ్ఞప్తి చేశారు.

## చాల్కి బాధితిరాలికి రూ.2.5 లక్షల ఎల్ఓసి అందజేత



**న్యాల్ కల్, అక్టోబర్ 10, (జనం సాక్షి)** : గత కొంతకాలంగా అనారోగ్యం తో బాధపడుతు.. హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్సలు పొందుతున్న బాధితురాలికి ముఖ్యమంత్రి సహాయనిధి రూ. 2.5 లక్షల మేర ఎల్ఓసి పత్రాన్ని అందజేశారు. మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కిరణ్ కుమార్ గౌడ్ చొరవతో శుక్రవారం మండలంలోని చాల్కి గ్రామానికి చెందిన బాధితురాలు మొహమ్మద్ గౌసియా బేగంకు మరింత మెరుగైన చికిత్స కోసం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. రాష్ట్ర ఆరోగ్య మంత్రి డాక్టర్ దామోదర రాజనర్సింహ ఆదేశం మేరకు తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, రాష్ట్ర నాయకుడు ఉజ్వల్ రెడ్డి, తదితరుల చేతుల మీదుగా బాధిత కుటుంబానికి ఎల్ఓసి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ శ్రేణులు మున్ను పాటిల్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళికాబద్ధంగా చదివి ఉన్నత లక్ష్యాలను చేధించాలి

**- కె.రవీందర్ రెడ్డి, ఇంటర్మీడియట్ విద్య జిల్లా అధికారి**




**నంగునూరు, అక్టోబరు 10( జనం సాక్షి)** విద్యార్థులకు ఇంటర్ కీలక దశ అని ఇంటర్మీడియట్ విద్య జిల్లా అధికారి కె.రవీందర్ రెడ్డి చెప్పారు. నంగునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థుల పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కళాశాల ప్రధానాచార్యుడు కె.శివకోటి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులు విద్యార్థులు ప్రథమ సంవత్సర విద్యార్థులకు సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఇంటర్మీడియట్ విద్య జిల్లా అధికారి కె.రవీందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరుచు కుని దాన్ని సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా తగిన కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కార్పొరేట్ కళాశాల కంటే నాణ్యమైన విద్యాబోధన జరుగుతోందని చెప్పారు. ఉన్నత చదువులు చదివి టీజీఎస్పీఎస్ ద్వారా ఎంపికైన అధ్యాపకులు ప్రభుత్వ జూనియర్ కళాశాల పని చేస్తున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు అధ్యాపకుల సేవలను సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలను సాధించాలని చెప్పారు. కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా అధ్యాపకులు విద్యార్థులు కృషి చేయాలని కోరారు. కళాశాలల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతున్నదని తెలిపారు. వచ్చే వార్షిక ఇంటర్నెట్ ఫలితాల్లో జిల్లాలో నంగునూరు మండలం ప్రథమ స్థానంలో నిలిచే విధంగా అందరూ కలిసికట్టుగా పనిచేసి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి తగిరెడ్డి దేశి రెడ్డి, చిన్నకోడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానాచార్యుడు కె.శ్రీనివాస్, కళాశాల అధ్యాపకులు జ్యోతి, బీమ్ రావు, భరత్, కవిత, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంఘాల ఆధ్వర్యంలో బంద్



**నంగునూరు, అక్టోబరు 10(జనం సాక్షి)** : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కేటాయింపు పై హై కోర్టు ఇచ్చిన స్టేను నిరసిస్తూ నంగునూరు మండలంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం బంద్ నిర్వహించారు. మండల కేంద్రమైన నంగునూరుతో పాటు మగ్దూంపూర్, జేపీ తండా తదితర గ్రామాల్లో పాఠశాలలను బహిష్కరించారు. వ్యాపార వాణిజ్య సంస్థలను మూసివేశారు. నంగునూరులో బీసీ యువజన సంఘాల ఆధ్వర్యంలో నంగునూరు వర్తక, వాణిజ్య దుకాణాలతో పాటు హొటళ్ళు, విద్యాసంస్థలు బంద్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు గోనేపల్లి శివ ప్రసాద్ గౌడ్, నరేష్, కొండిల్ల రాజు, రచ్చ సిద్ధు,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. మగ్దుంపూర్ లో నిర్వహించిన ఈ బంద్ లో వాసర యాదమల్లు, మంత్రి కొమురయ్య, జాప నర్సింలు, బట్ట కరుణాకర్, జాప రమేశ్, గంగరబోయిన రాకేశ్, కొత్వాల్ రాజు, అచ్చిన హరికిషన్, ఉప్పల కృష్ణమాచారి పాల్గొన్నారు. జేపీ తండా వాసులు రాంపూర్ క్రాసింగ్ వద్ద... రాష్ట్ర బీసీ సంఘాల పిలుపు ధర్నా చేశారు. స్థానిక సంస్థల్లో బీసీ 42 శాతం బిల్లును చట్టబద్ధత చేసి ఎన్నికలకు వెళ్లాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా గిరిజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు భూక్య బిక్షపతి నాయక్, బీసీ నాయకులు భాస్కర్ ఆంజనేయులు, భరత్, నర్సింలు, రాజ్ కుమార్, శేఖర్, పరశురాములు, శ్రీనివాస్ యాదగిరి, గణేశ్, సురేశ్, నరేశ్, సాయి రాకేశ్, కృష్ణమూర్తి, నరేశ్, శివ, చంద్రం, గణేశ్, పిట్టల భరత్, శివ, నరసింహులు, యాదగిరి రాకేష్ కనక చారి. మల్లేష్ చందు నర్సింలు రాజేందర్ సంతు స్వామి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాలలో బీఆర్ఎస్ నాయకులను పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా



చేర్యాల (జనంసాక్షి) అక్టోబర్ 10: చేర్యాల మండలంలో పలువురిని శుక్రవారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పరామర్శించారు. బిఆర్ఎస్ పార్టీ చేర్యాల టౌన్ ప్రెసిడెంట్ ముస్త్యాల నాగేశ్వరరావ్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన విషయం తెలుసుకొని పరామర్శించారు. అనంతరం చేర్యాల మున్సిపాలిటీ చెందిన మాజీ కౌన్సిలర్ మంగోలు చంటి నానమ్మ మంగోలు ఎల్లమ్మ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని ఎల్లమ్మ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమాలలో బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులు దళారుల నమ్మి మోసపోవద్దు

చిన్న శంకరం పేట్అ క్టోబర్ 10 ( జనం సాక్షి) చిన్న శంకరంపేట మండలం ఖాజాపూర్ గ్రామంలో రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వివిధ పార్టీ నాయకులు రైతులతో కలిసి శుక్రవారం రోజు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన దాన్యం దళారులకు విక్రయించకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యాన్ని తరలించి గిట్టుబాటు ధర పొందాలని సూచించారు రైతులకు ఇబ్బంది కాకుండా కొనుగోలు కేంద్రం వద్ద అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తామన్నారు ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను ప్రకారం ధాన్యము కొనుగోలు చేస్తామని సెంటర్ నిర్వాహకులు చెప్పారు ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నిర్వాహకులు లింగం గౌడ్, కురుమ మల్లేశం, స్థానిక నాయకులు ఆర్పిఎం రాములు. తిగుళ్ల బిక్షపతి (గుడ్డు). ప్రభాకర్ చారి, తిగుల్ల స్వామి, వాసు, శ్రీనివాస్, రాములు, రాజు, లేఖత్, నర్సింలు భూమయ్య, శివ రైతులు పాల్గొన్నారు



## ధూళిమిట్టలో వృద్ధుడిపై కోతుల దాడి

### కోతుల బెడదను నివారించాలని ప్రజల డిమాండ్



**చేర్యాల, (జనంసాక్షి)** : గ్రామాలలో మనుషులపై రోజు రోజు కోతుల దాడులు ఎక్కువగా జరుగుతున్నాయి. ధూళి మిట్ట గ్రామంలో రోడ్డుపై నడుచు కుంటూ వెళుతున్న తుషా లపురం మల్లయ్య (70) వృద్ధుడి పై కోతుల గుంపు దాడి చేసి విచక్షణ రహితముగా కోరుకిన కోతులు, వృద్ధుడి అరుపులు విని చుట్టుపక్క స్థానికులు కర్రలతో కోతులను కొట్టిన విడవకుండా దాడి చేశాయి. ఇది గమనించిన మరికొంత మంది పెద్ద పెద్ద అరుపులతో కర్రలతో కోతులపైకి వెళ్లడంతో విడిచి పెట్టడంతో ప్రాణాపాయం తప్పింది. వృద్ధుడికి తీవ్ర గాయాలు కావడంతో హుటాహుటిగా ఆసుపత్రికి తరలించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రామాలలో కోతుల బెడద లేకుండా చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పీఏసిఎస్ చైర్మన్ పై కేసు నమోదు

శివ్వంపేట,జనంసాక్షి:మండల పరిధి కొంతాన్ పల్లి గ్రామ శివారులోని కరీంకుంట సర్వేనంబర్ 341లో 3.27 ఎకరాలు ఉండగా అందులోనే అరెకరం ఆక్రమించి రోడ్డు నిర్మించారని నర్సాపూర్ నీటిపారుదల శాఖ డీఈ బుజ్జి బాబు పేర్కొన్నారు. దీనిపై కొంత కాలం కింద రెవిన్యూ అధికారులతో కలిసి తాము కరీంకుంట శిఖాన్ని జాయింట్ సర్వే చేసి, హద్దులు నిర్ధారించామన్నారు. కబ్జా చేసిన వారికీ నోటీసు ఇచ్చినా రోడ్డు తొలగించడం లేదన్నారు. సదరు భూమిని చింతల వెంకట్ రాం రెడ్డి ఆక్రమించారంటూ డీఈ బుజ్జిబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు శివంపేట ఎస్ఐ మధుకర్ రెడ్డి పేర్కొన్నారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం : ఏడిఈ మోహన్ బాబు

**చిన్న శంకరం పేట. అక్టోబర్ 10. ( జనం సాక్షి)**
నేడు, రేపు. మెదక్ హవేళీ ఘనపూర్, చిన్నశంకరంపేట, పాపన్నపేట మండలాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం సబ్ స్టేషన్ లో మరమ్మతులు, ట్రీ కటింగ్, కరెంట్ తీగల మార్పు లు నాణ్యమైన విద్యుత్తు అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలకు మరింత నాణ్యమైన, అంతరాయం లేకుండా విద్యుత్తు సరఫరా చేసేందుకు సబ్‌స్టేషన్లలో మరమ్మతులు, విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్ల మరమ్మతులు, ట్రాన్స్ ఫార్మర్ల వద్ద ఫెన్సింగ్, కరెంట్ తీగల మార్పులతో పాటు ట్రీ కటింగ్ తదితర పనులు చేపట్టనున్న దృష్ట్యా జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంతో పాటు మెదక్, హవేళీ ఘనపూర్, చిన్న శంకరంపేట, పాపన్నపేట మండలాల్లో శనివారం, ఆదివారం. రెండు రోజుల పాటు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మెదక్ విద్యుత్తు శాఖ ఏడీఈ మోహన్?బాబు, మెదక్? పట్టణ, హవేళీ ఘనపూర్ మండల ఏఈ నవీన్, మెదక్, చిన్నశంకరంపేట, పాపన్నపేట మండలాల ఏఈలు రాజ్ కుమార్, దినకర్, నర్సింలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల కురిసిన



భారీ వర్షాలు, వరదల కారణంగా ఆయా మండలాల్లోని సబ్ స్టేషన్లలో మరమ్మతుల దృష్ట్యా. విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రజలు, రైతులు తమకు సహకరించాలని ఏడీఈ మోహన్ బాబు, ఏఈలు నవీన్, రాజ్‌కుమార్, దినకర్, నర్సింలు కోరారు.

## వినాయక మార్ట్ పై చర్యలు తీసుకోవాలి




**చేర్యాల (జనంసాక్షి) అక్టోబర్ 10 :** చేర్యాల పట్టణంలోని వినాయక మార్టులో ఎమ్మార్పీ కంటే అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారనీ వెంటనే ఈ మాటపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుట్టి సత్యనారాయణ అధికారులను కోరారు. ఒక వస్తువు మీద రూ.170 రూపాయలు ఉంటే 174 రూపాయలు వసులు చేశారని, ఇదేంటని మార్టు వాళ్లను ప్రశ్నించగా మాకు తెలువది కంప్యూటర్లో ఫీడ్ అయి ఉన్నది 174 రూపాయలు ఇవ్వవలసినదే అని వసూలు చేశారని తెలిపారు. పోయిన సంవత్సరం ఇదే విధంగా వినాయక మార్ట్ లో అధిక డబ్బులు వసూలు చేయడం వలన తూనికల కొలతలు శాఖ అధికారి ఫిర్యాదు చేయాగ మాట నిర్వాహకులు మళ్లీ అదే తంతుగా వస్తువులపై అధిక ధరలు వసూలు చేస్తున్నారని. ఈ విధంగా అధిక ధరలతో జనాలను మోసం చేస్తున్న వీరిపై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకుని అన్ని మర్ట్ లు చెక్ చేసి ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ శ్రేణులు అధైర్య పడవద్దు



రాయికోడు,అక్టోబర్ 10,(జనం సాక్షి) : త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ తిరిగి ప్రారంభమవుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రేణులు ఎవరు కూడా అధైర్య పడద్దని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రముఖ న్యాయవాది జి అంజయ్య,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీల సంక్షేమానికి కట్టుబడి ఉందని వారి అభివృద్ధి కొరకే అసెంబ్లీలో తీర్మానించి 42 శాతం రిజర్వేషన్లను కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడం ప్రభుత్వానికి నాలుగు వారాల గడువు విధించడం కారణంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు బ్రేక్ పడిందన్నారు.

## కడవేర్గు జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు మహిళల చట్టాలపై అవగాహన

### చేర్యాల ఎస్ఐ వేముల నవీన్

**చేర్యాల (జనంసాక్షి) అక్టోబర్ 10 :** చేర్యాల మండలంలోని కడవేర్గు గ్రామంలో మహిళల చట్టాలపై, సైబర్ నేరాలు, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఈవిటీజింగ్, నూతన చట్టాలపై చేర్యాల ఎస్ఐ నవీన్, హుస్నాబాద్ షీటీమ్ బృందం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చేర్యాల ఎస్ఐ నవీన్ మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మహిళల రక్షణకు సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దు, తెలిసి తెలియని వయసులో ప్రేమ పెళ్లి అంటూ జీవితాలు నాశనం చేసుకోవద్దని, తల్లి దండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. పెద్దలను గురువులను గౌరవించడం నేర్చుకోవాలని, ఇష్టపడి చదివే వారు తప్పకుండా ప్రయోజకులు అవుతారని జీవితంలో మంచిగా స్థిరపడతారని తెలిపారు. తాత్కాలిక ఆనందం గురించి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. క్లాస్ రూమ్ లలో అందరితో కలిసి ఉండి నిజమైన స్నేహాన్ని ఏర్పరచుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. ఏదైనా సమస్య ఉంటే వెంటనే సంబంధిత క్లాస్ టీచర్ కి లేదా హెడ్మాస్టర్ కు తెలియపరచాలి. లేదంటే డయల్ 100 స్థానిక పోలీసులకు లేదంటే సిద్దిపేట షీటీమ్ వాట్సాప్ నెంబర్ 8712667434 నెంబర్లకు కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ రాజమణి, మరియు ఉపాధ్యాయులు, హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుళ్లు ప్రశాంతి, స్వప్న, కానిస్టేబుళ్లు బాబు, కృష్ణ భరోసా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# భవాని మత ఆలయంలో హుండీ చోరి

మొగుడంపల్లి, (జనం సాక్షి):మండల పరిధిలోని ఖంజామల్పూర్ గ్రామంలోని భవాని మాత లయంలోని హుండీ రాత్రి చోరి జరిగింది. ఆలయంలోని హుండీ బాక్స్‌ను గుర్తు తెలియని దుండగులు గురువారం అర్ధరాత్రి పగలగొట్టి లోపల ఉన్న నగదు మొత్తాన్ని అపహరించినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, దాదాపు రూ.5 లక్షల వరకు నగదు చోరీ జరిగినట్లు అంచనా,రెండు వెండి కిరీటలు చోరీ అయినట్టు తెలిపారు. ఆలయం సీసీ కెమెరాలు పనిచేయకపోవడం, రాత్రి గస్తీ లేకపోవడం వల్ల దొంగతనం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆలయ కమిటీ సభ్యులు ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభిం చారు. క్లూస్ టీమ్, సహాయంతో ఆధారాలు సేకరిస్తున్నారు.స్థానికులు ఆలయంలో సీసీ కెమెరాల ఏర్పాటు, భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.





## రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు తూప్రాన్ గీతా విద్యార్థి ఎంపిక

**తూప్రాన్, సెప్టెంబర్ 10( జనం సాక్షి):** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ ం 17 కరాటే బాలుర విభాగంలో తూప్రాన్ గీతా స్కూల్ తొమ్మిదవ తరగతి విద్యార్థి ఎం.అఖిల్ కుమార్ రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ప్రేమ్ రాజ్ తెలియజేశారు. సంగారెడ్డి జిల్లాలోని సదాశివపేటలో జరిగిన ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడు. నవంబర్ మొదటి వారంలో పెద్దపల్లి జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పి. రామాంజనేయులు, చైర్ పర్సన్ పి ఉష, డైరెక్టర్లు రాఘవేందర్ గౌడ్, నారాయణ గుప్త, ప్రిన్సిపాల్ ప్రేమ్ రాజ్, ఇంచార్జి ప్రిన్సిపాల్ రాజేశ్వర్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.

## 20న దీపావళి జరుపుకోవాలి

### ప్రముఖ వేద పండితులు - శాస్త్రుల వామన శర్మ



శివ్వంపేట అక్టోబర్ 10 జనంసాక్షి: ఈ నెల 20 న మంగళహారతులు తీసుకొని ఆదే రోజు దీపావళి పండుగ ను జరుపుకోవాలని ప్రముఖ వేద పండితులు, శివ్వంపేట గ్రామ పురోహితులు వామన శర్మ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 20 సోమవారం రాత్రి వ్యాపార, వాణిజ్య సముదాయాల వారు ధనలక్ష్మి పూజలు చేయాలని తెలియజేశారు. ఈ సంవత్సరం విశేషం ఏమిటంటే సోమవారం రోజున అమావాస్య కలిసి ఉండడం వల్ల దీనిని సోమవతి అమావాస్య అంటారన్నారు. క్యాలెండర్‌లో వచ్చే తిథులు ప్రామాణికం కాదని శాస్త్రం చెప్పేదే నిజమైనదన్నారు.

## 12 న సంగారెడ్డి పట్టణ కమిటీ ఎన్నిక



సంగారెడ్డి, అక్టోబర్ 10 (జనం సాక్షి) : ఈనెల 12 ఆదివారం సంగారెడ్డి పట్టణంలోని శ్రీ వీరభద్రేశ్వర స్వామి ఆలయం కొత్త బస్టాండ్ ఎదురుగా ఉదయం 10 గంటలకు వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణ కమిటీ ఎన్నికలు నిర్వహించనున్నట్టు వీరశైవ లింగాయత్ సమాజం జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు తెలిపారు. శుక్రవారం సంగారెడ్డి లోని పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో ఆయన మాట్లాడుతూ ఈనెల 12 ఆదివారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి శ్రీ వీరభద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో వీరశైవ లింగాయత్ సమాజం సంగారెడ్డి పట్టణ ఎన్నికల నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంగారెడ్డి పట్టణ వీరశైవ లింగాయత్ బంధువులందరూ ప్రతి ఒక్కరూ పాల్గొని ఎన్నికను విజయవంతం చేయలని పిలుపునిచ్చారు. ఇప్పపల్లి నర్సింలు వెంట ప్రధాన కార్యదర్శి కొంక రాజేశ్వర్ ఉన్నారు.

## బీసీలను మోసం చేస్తుంది రేవంత్ రెడ్డే

### జిల్లా మాజీ ఎంపీపీల ఫోరం అధ్యక్షులు హరికృష్ణ



**శివ్వంపేట అక్టోబర్ 10 జనంసాక్షి:** బీసీలను మోసం చేస్తుంది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని జిల్లా పరిషత్ మాజీ ఎంపీపీల పోరం అధ్యక్షులు, శివ్వంపేట మాజీ ఎంపీపీ కల్లూరి హరి కృష్ణ అన్నారు. మండల పరిధిలోని ఎదుల్లాపూర్ లో తన నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42% రిజర్వేషన్ అంటూ నోటి ద్వారా ఇస్తూ, చేతి ద్వారా లాగేసాడన్నారు. బీసీలకు కల్లి బొల్లి మాటలు చెబుతూ మోసపూరిత వ్యాఖ్యలు చేస్తూ కాలం వెళ్ళబుచ్చారని తీరా హైకోర్టు ద్వారా ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి తేటతెల్లమయిందని, కాంగ్రెస్ నాయకులు చేసే మోసాలను ప్రజలు గమనిస్తూరని హరికృష్ణ గుర్తు చేశారు. ఇకనైనా శిత్తశుద్ధితో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేసి, బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనిత రాజశేఖర్ గౌడ్, నాయకులు శేఖర్ పాల్గొన్నారు.

## నేడు చేర్యాలలో త్రీ పేజ్ విద్యుత్ సరఫరా బంద్

చేర్యాల (జనంసాక్షి): 132/33కేవీ ముస్త్యాల ఎస్ఎస్ సబ్ స్టేషన్ లో మరమ్మతు పనుల నేపద్యంలో ఆకునూరు, నాగపూరి, కడవర్గు, చేర్యాల, ముస్త్యాల సబ్ స్టేషన్ ల పరిధిలో ఉన్న కడవేర్గు, పోతిరెడ్డిపల్లి, పెద్దరాజపేట, గర్జకుంట, వేచరేణి, చిట్యాల, తాడూరు, దానంపల్లి, దొమ్మాట, కొత్త దొమ్మాట రాంపూర్, మాసిరెడ్డిపల్లి వినియోగదారులు నేడు శనివారం ఉద యం 10 గంటల నుండి సా.5 గంటల వరకు త్రీ పేజ్ నిలిపివేసి సింగిల్ ఫేజ్ సరఫరా ఉంటుందని చేర్యాల టౌన్, రూరల్ విద్యుత్ అధికారులు తెలిపారు.

## మనస్థాపంతో.. యువకుడు

పాపన్నపేట, అక్టోబర్ 10 (జనంసాక్షి) : ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మెదక్ జిల్లా పొడ్చన్ పల్లి తండాలో శుక్రవారం వెలుగు చూసింది. స్థానిక ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తండాకు చెందిన కేతావత్ విజయ్ కుమార్ (32) మార్కెటింగ్ చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. రెండు రోజులుగా దిగులుగా ఉంటూ పని నిమిత్తం గురువారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్ళి తిరిగి ఇంటికి రాకపోయే సరికి కుటుంబీకులు పలుమార్లు ఫోన్ చేసిన స్పందించ లేదు. దీంతో చుట్టూ పక్కల వెతికారు. శుక్రవారం ఉదయం వెతుకుతుండగా తండా సమీపం లోని అటవీ ప్రాంతంలో చెట్టుకు ఉరి వేసుకుని కనిపించాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతుడి తండ్రి రామ్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు.

## మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు : ఎస్ఐ



పాపన్నపేట, అక్టోబర్ 10 (జనంసాక్షి) : మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామని ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. మెదక్ జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు ఆదేశాలతో శుక్రవారం సాయంత్రం పాపన్నపేట ప్రధాన చౌరస్తా వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు,వాహనాల తనిఖీలు చేశారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు సంబంధిత పత్రాలు వెంట ఉంచుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితులలో మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని,రోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నారు. ఏఎస్ఐ దేవీదాస్, కానిస్టేబుళ్లు బి.శివకుమార్,వెంకటేష్ ఉన్నారు

## పాఠశాలకు ఉపాధ్యాయులను నియమించాలి



**మల్దకల్ అక్టోబర్ 10 (జనంసాక్షి)** మండలంలోని నేతువానిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు లేక విద్యావ్యవస్థ కుంటు పడిందని వెంటనే విద్యా వాలంటీర్ల నియమించాలని శుక్రవారం గ్రామయువకులు మల్దకల్ మండల విద్యాధికారి సురేష్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో 100 మంది విద్యార్థులకు కేవలం ఒకే ఒక ఉపాధ్యాయుడు ఉన్నారని,దీని ద్వారా విద్యా వ్యవస్థ కుంటుపడిందని తెలిపారు.విద్యా బోధన మెరుగు కోసం వెంటనే ముగ్గురు ఉపాధ్యాయులను నియమించి,గ్రామ విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు నాగేంద్ర,తిమ్మప్ప, ఈరన్న, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

## చెక్ పోస్టు వద్ద అప్రమత్తంగా ఉండాలి



కృష్ణ, అక్టోబర్ 10 (జనం సాక్షి): కృష్ణ మండలం పోలీస్ స్టేషన్ పరిధిలోని కృష్ణ బ్రిడ్జి బార్డర్, చెక్ పోస్ట్ ను మక్తల్ సిఐ రామ్ లాల్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు, చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ సిబ్బంది ని ఆయన పర్యవేక్షించి వాహనాల తనిఖీల విధానం, భద్రత ఏర్పాట్లు తనిఖీ నిర్వహించి, చెక్ పోస్ట్ వద్ద అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిరంతరం వాహనాలు తనిఖీ నిర్వహించాలని, వాహనాల నెంబర్లను రిజిస్టర్ లో నమోదు చేయాలని తెలిపారు. అనంతరం మక్తల్ సిఐ రామ్ లాల్, ఎస్ఐ ఎస్ ఎమ్ నవీద్, ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు చేపట్టారు.వాహన పత్రాలు, అనుమతులు, ప్రయాణికుల వివరాలను సక్రమంగా పరిశీలించి, అనుమానాస్పద వాహనాలు, వ్యక్తులపై ప్రత్యేక దృష్టి సారించారు. సరిహద్దు ప్రాంతమవుతున్నందున అక్రమ రవాణా, అనధికారిక వస్తువుల కదలికను అరికట్టేందుకు పోలీసులు ఈ తనిఖీలు కొనసాగిస్తున్నారని తెలిపారు.ప్రజలు పోలీసు తనిఖీలకు సహకరించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలను గమనిస్తే వెంటనే లోకల్ పోలీసులకు సమాచారం అందించాలని సిఐ రామ్ లాల్ తెలిపారు.

## గుండె పోటు తో మహిళ మృతి

కృష్ణ, అక్టోబర్ 10 (జనం సాక్షి) :

మండలం గుడెబల్లుర్ గ్రామ శివారులో శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో దండు శంకరమ్మ (43), అనే మహిళ గుండే పోటుతో మృతి చెందింది. మహిళ గుడెబల్లూరు గ్రామ శివారులో మేకలు కాస్తూ ఉండగా గుండెపోటుతో రావడంతో పొలంలోనే కుప్పకూలింది. మృతురాలి కుమారుడు రాము , ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు కృష్ణ ఎస్సై నవీద్ తెలిపారు.

# నాణ్యతలేని మాంసాన్ని విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి



**అచ్చంపేట అక్టోబర్ 9 (జనం సాక్షి )** పట్టణంలోని మాంసము విక్రయం చేసే మార్కెట్లో విక్రయదారులు చనిపోయిన గొర్లను మేకలను మార్కెట్లోకి తెచ్చి మోసం చేస్తూ అమ్ముతున్న విక్రయదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అచ్చంపేట పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కి నాణ్యతలేని మాంసాన్ని చనిపోయిన గొర్లు మేకలను అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలని వ్రాతపూర్వకంగా రాసి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అచ్చంపేట పట్టణంలో విచ్చలవిడిగా చనిపోయిన గొర్లను మేకలను, గొర్ల మేకల పాలు తాగే పిల్లల మాంసాన్ని అమ్ముతూ ప్రజలకు మోసం చేస్తున్నారని ఎన్నిసార్లు చెప్పినా మార్కెట్లో అమ్మే విక్రయదారుల విక్రయదారులు మార్పు రావడంలేదని అట్లాంటి వారి పైన ప్రత్యేకమైన దృష్టి పెట్టి చట్టపరమైనటువంటి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేజీ మాంసం ధర 900 నుంచి 1000 రూపాయలకు అమ్ముతున్న నాణ్యతతో కూడిన మాంసాన్ని విక్రయించకపోవడంతో మాంసం తినే ప్రియులలో అసహనం వ్యక్తం అవుతుందని అనేకసార్లు మార్కెట్లలో విక్రయదారులతో గొడవలు పడ్డటువంటి పరిస్థితులు ఉన్న అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని శానిటేషన్ ఇన్స్పెక్టర్ గాని ఫుడ్ ఇన్స్పెక్టర్ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి నాణ్యతలేని మాంసం అమ్ముతున్నటువంటి వారి పైన చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని అట్లాంటి వారిని ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని మార్కెట్ ఎప్పటికప్పుడు నకిలీ వస్తువులను నకిలీ మాంసాన్ని నాణ్యతలేని వస్తువులను అమ్మేటటువంటి అధికారులపై వినియోగదారులపై ప్రత్యేకమైనటువంటి చర్యలు తీసుకోవాలి ఈ సందర్భంగా వారు మున్సిపల్ అధికారులు కోరారు. లేనిచో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు శంకర్ నాయక్ నాయకులు రాములు సయ్యద్ తారా సింగ్ తదితరులు ఉన్నారు.

## ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి

**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యం.తారా సింగ్**

అచ్చంపేట అక్టోబర్ 9 (జనం సాక్షి) డివిజన్ కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం తారా సింగ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 22 నెలలు నెలలు గడుస్తున్నా కానీ విద్యార్థులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైన పరిస్థితి ఉంది. 22 నెలలు గడుస్తా ఉన్న ప్రజా ప్రభుత్వంలో కనీసం విద్యాశాఖ మంత్రిని నియమించలేని పరిస్థితుల్లో రేవంత్ రెడ్డి సర్కారు ఉందని వారున్నారు విద్యార్థులకు రావలసిన దాదాపు 8,000 కోట్లకు పైగా పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు ఈ రాష్ట్రంలో ఉన్నాయి. మేము అధికారంలోకి వస్తే మార్పు తీసుకొస్తాం, విద్యార్థులకు పెండింగ్ బకాయిలను విడుదల చేస్తామని చెప్పి ఇంతవరకు దాని ఊసే లేవని ఇతర పరిస్థితి ఈ రాష్ట్రంలో లేదు. విద్యార్థులు సర్టిఫికెట్లు కావాలని కళాశాల యజమానియాలను అడిగితే వారి పూర్తి రియంబర్స్మెంట్ కడితేనే ఇస్తామని చెబుతున్న పరిస్థితి ఉంది. ఎలాంటి ఆంక్షలు లేకుండా విద్యార్థులకు సర్టిఫికెట్ ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేయడం జరుగుతుంది. పెండింగ్ బకాయలు రాకపోవడం వలన ఒకపక్క విద్యార్థులు మరొక పక్క కళాశాల యజమాన్యాలు అనేక ఇబ్బందులు పడుతున్నా కానీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరంన్నారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తం గా ఉన్నా విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేయడం జరుగుతుంది. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉంది. ఖాళీగా ఉన్న టీచర్ ఎంఈఓ పోస్టులను జూ. డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలన్నారు పెండింగ్ లో ఉన్న మిస్ కాస్మోటిక్ చార్జీలను తక్షణమే విడు దల చేయాలన్నారు అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకుల పాఠశాలల హాస్టలకు సొంత భవనాలు నిర్మించాలన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎండి సయ్యద్ నాయకులు విశాల్ శ్రీను పరమేష్ తదితరులు పాల్గొన్నారు

## వర్షం పడలేదు, వాగు ఎలా వచ్చింది?



నర్వ అక్టోబర్ 10(జనంసాక్షి): మండల పరిధిలో గల శ్రీపూరం కల్వాల్ రెండు గ్రామాల మధ్యలో ఉన్న వాగుపై గతంలొ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో వాగుపై వంతెన నిర్మించారు. ఇప్పుడు వాగు ఆకస్మికంగా వంతెనపై నీరు ప్రవ హించి అటు కల్వాల్ ఇటు శ్రీపూరం గ్రామాల మీదుగా కూలి పనులకై వేరే గ్రామాల నుండి నర్వ చుట్టూ గ్రామాలకు వెళ్ళి జీవనం గడుపుతున్న అందరికి ఈవాగు పెను ప్రమాదంగా మారింది, ఉదయం కూలీ పనులకు వెళ్ళినపుడు లేని నీరు సాయంత్రం తిరిగి వెళ్లే సమయానికి బిడ్జ్ పారు తున్న నీటి ప్రవాహం వాల్ల సొంత గ్రామాలైన కల్వాల్ సత్యారం గడ్డంపల్లి ముష్టిపల్లి పలు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతు న్నారు. నిత్య అవసరలకై మఖ్తల్ కి వెళ్లినవాళ్ళు వాగు ప్రవాహం తెలుసుకొని జక్లేర్ నర్వ రాయికోడ్ నుండి గ్రామానికి చేరుకున్నారని ఇలా చాలా సంవత్సరాల నుండి ఇదే పరిస్థితి గడుపుతున్నామని గ్రామస్తులు వాపోతున్నారు.ఈసంవత్సరం వానలు ఎక్కువగా ఉన్నందువల్ల పై గ్రామాలలో మోస్తారు వాన పడిన వాగు ప్రవాహం ఇలాగే ఉంటుందని ప్రభుత్వం స్పందించి హైలెవల్ బిడ్జ్ వెంటనే నిర్మిం చి మాకు న్యాయం చేయాలనీ ప్రభుత్వాన్ని ప్రజలు కోరారు.

## భార్యాభర్తల మధ్య గొడవ ఉరేసుకొని భర్త మృతి

**- మృతుని ఒంటిపై గాయాలు - అనుమానాస్పద మృతిగా కేసు నమోదు**

రేవల్లి, అక్టోబర్ 10 (జనంసాక్షి)

రేవల్లి మండలంలోని పాత తండా గ్రామ పంచాయతీకి చెందిన నున్సావత్ బౌసింగ్ తండ్రి హనుమంత్ నాయక్, వయస్సు 35 సంవత్సరాలు, ఇతనికి ఒక కూతురు ఇద్దరు కుమారులు కలరు. గత నాలుగు సంవత్సరాలుగా తన భార్య, పిల్లలతో కలిసి హైదరాబాద్‌లో కూలీగా పనిచేస్తూ జీవించేవాడు. తేది: 09-10-2025 సాయంత్రం బౌసింగ్ దంపతులు గ్రామానికి వచ్చారు. రాత్రి సమయంలో ఇంట్లో భార్య భర్తలు ఇద్దరూ గొడవపడ్డారు. తేది: 10-10-2025 ఉదయం బౌసింగ్ తన ఇంట్లో ఉయ్యాల కొండికి ఎరుపు చీరతో ఉరి వేసుకొని మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు గుర్తించారు. ఇంటి తలుపు లోపల నుండి గడియ పెట్టి ఉండగా, పక్కనే నీలిరంగు డ్రమ్ము కనిపించింది. బౌసింగ్ ఒంటిపై గాయాలు ఉండడంతో తన కుమారుడు మృతిపై అనుమానం ఉందని తల్లి తులసి ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ తెలిపారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**వనపర్తి బ్యూరో అక్టోబర్ 10 జనంసాక్షి**

వనపర్తి పట్టణంలోని 6 వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త పొనకంటి కృష్ణయ్య అనారోగ్యంతో గురువారం రాత్రి మృతి చెందారు.విషయం తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి శుక్రవారం ఉదయం బాధిత కుటుంబాన్ని పరామర్శించి మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కృష్ణయ్య మృతి గల కారణాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి కృష్ణ, మాజీ కౌన్సిలర్లు విభూది నారాయణ, బ్రహ్మం చారి, చీర్ల సత్యం సాగర్, నక్క రాములు, వనపర్తి నియోజక వర్గ సమన్వయ కర్త లక్కాకుల సతీష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా డే కార్యక్రమం



**వీపనగండ్ల అక్టోబర్ 11 (జనం సాక్షి )**

వీపనగండ్ల మండల కేంద్రంలోని సామాజిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా మెడికల్ నోడల్ అధికారి డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాటాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భవతుల ప్రసవాలు జరగాలని ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రిలో పట్ల నమ్మకం కలిగించాలని అన్నారు. ఆశా కార్యకర్తలకు ఇచ్చిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. అత్యవసర సమయంలో ఆస్పత్రి సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. ఫ్రైడే కార్యక్రమాల్ని పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యులు హేమవర్ధన్, కరుణ శ్రీ, భాగ్యశ్రీ, కవిత,కేశవులు, ఇచ్చి కళమ్మ, విజయ కుమారి, జహంగీర్ హెచ్ ఈ, ఏఎన్ఎం ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలను గూడ్స్ వాహనాల్లో రవాణా చేయరాదు



నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10(జనంసాక్షి): నారాయణపేట జిల్లా కేంద్రంలో టౌన్ లో ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నారాయణపేట పోలీసులు ఆకస్మితంగా వాహనాల తనిఖీలు నిర్వహించి ప్రజలను, కూలీలను, చిన్న పిల్లలను గూడ్స్ వాహనాలలో రవాణా చేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.ప్రజల రక్షణ, రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ప్రజలను గూడ్స్ వాహనాల్లో తరలిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకో వడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. శుక్రవారం ఎస్పి ఆదేశాల మేరకు టౌన్ లో కూలీలను తరలిస్తున్న గూడ్స్ వాహనాలను పట్టుకుని వారికి అవగాహన కల్పించి ఆర్టీవో కు అప్పగించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రవాణా చట్ట ప్రకారం గూడ్స్ వాహనాలు కేవలం సరుకుల రవాణా కోసమే ఉపయోగించాలి వాటిలో వ్యక్తులను, కూలీలను, చిన్నపిల్లలను రవాణా చేయడం నేరమని తెలిపారు. గూడ్స్ వాహనాల్లో ప్రయాణించడం వల్ల తీవ్ర ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువ ఉంటాయని తెలిపారు. వాహన దారులు, డ్రైవర్లు గూడ్స్ వాహనాల్లో వ్యక్తులను తీసుకెళ్లినట్లు గుర్తించిన పక్షంలో సంబంధిత వాహనం పై చర్యలు తీసుకొని వానాలను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రజలు కూడా తమ ప్రాణాలను ముప్పుగా మారే ఈ విధానాన్ని ఎట్టి పరిస్థితుల్లో అనుసరించరాదని కోరారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు గౌరవించి సురక్షిత రవాణా కోసం బస్సులు, ఆటోలు, టాక్సీల వంటివి వాడాలి అని మీ ప్రాణాలు మీ చేతిలో ఉన్నాయి అని గుర్తుంచుకొని ప్రయాణం చేయాలని తెలిపారు.

## 42 శాతం రిజర్వేషన్ల సాధనకై మరో పోరాటం

జడ్చర్ల, అక్టోబర్ 10 (జనంసాక్షి): చట్ట బద్ధతతో కూడిన 42 శాతం రిజర్వేషన్ల సాధనకై త్వరలో ఉద్యమ కార్యచరణ నిర్వహించి పోరాటం చేస్తామని బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ ఉన్నారు. శుక్రవారం మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో ఏర్పాటు చేసిన బిసి ముఖ్య నాయకుల సమావేశంలో బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ యాదవ్, రజక సంఘం జాతీయ అధ్యక్షులు నడిమింటి శ్రీనివాసులు మాట్లాడుతూ బీసీలను మోసం చేయడం సీఎం రేవంత్ రెడ్డికి ఇదే మొదటిసారి కాదని, 2018, 23 అసెంబ్లీ ఎన్నికలలో బీసీలకు 34 స్థానాలు కేటాయిస్తామని ప్రకటించి మోసం చేశారని, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసే ఉద్దేశం లేనందుకే కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయకుండా జీవో 9 తీసుకువచ్చి, ఎన్నికలు జరగకుండా కోర్టు స్టే ఇవ్వడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కారణమని, బీసీ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు, మంత్రులు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలుపై ముఖ్యమంత్రిపై ఒత్తిడి తేవాలని, రాష్ట్రవ్యాప్తంగా బీసీలు రిజర్వేషన్ల సాధనకై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు గొడుగు నరసింహులు, కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయకుమార్, జిల్లా నాయకులు మాచారం శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోపాల్, శివ శంకర్, మండల కార్యదర్శిలు, సురభి రఘు, చెన్నయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపితే జైలు శిక్ష

వెల్దండ అక్టోబర్ 10( జనంసాక్షి ) : వెల్దండ మండల కేంద్రంలో వాహనాల తనిఖీలలో భాగంగా డ్రింక్ అండ్ డ్రైవ్ లో ఒక్కరు పట్టుబడినట్లు ఎస్సై కురుమూర్తి తెలిపారు. మద్యం తాగి వాహనం నడుపుతున్న మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన వరికుప్పల లక్ష్మయ్యని అదుపులోకి తీసుకొని కల్వకుర్తి కోర్టులో శుక్రవారం హాజరుపరిచగా న్యాయమూర్తి కావ్య అతనికి మూడు రోజులు జైలు శిక్షతోపాటు వెయ్యి రూపాయలు జరిమానా విధించినట్లు ఎస్సై కురుమూర్తి తెలిపారు.

## ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీ




నాగర్ కర్నూల్, అక్టోబర్ 10(జనంసాక్షి): నాగర్‌కర్నూల్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ (ఆర్ట్స్ & కామర్స్)లో అక్టోబర్ 10, 2025న ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆర్థికశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సోషల్ మీడియా విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై ప్రభావం అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ డా. కె. గీతాంజలి ప్రారంభించి, సోషల్ మీడియా వినియోగం విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై చూపుతున్న ప్రభావాన్ని అర్థం చేసుకోవడం అవసరమని, డిజిటల్ వేదికలను బాధ్యతాయుతంగా వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ఆర్థికశాస్త్ర విభాగాధిపతి వై. కృష్ణయ్య అధ్యక్షత వహించి, సోషల్ మీడియాను సమతుల్యంగా వినియోగించడం ద్వారా మానసిక స్థిరత్వం కాపాడుకోవాలని విద్యార్థులకు సూచించారు. విభాగ ఉపాధ్యాయులు డా. ఆర్. కృష్ణ,సతీష్, బిల్కీస్ ఆరా మరియు ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులను ప్రోత్సహించి, సోషల్ మీడియాను విద్యా మరియు సానుకూల ప్రయోజనాల కోసం వినియోగించాలని సూచించారు. విద్యార్థులు సోషల్ మీడియా సానుకూల, ప్రతికూల ప్రభావాలను విశ్లేషిస్తూ తమ ఆలోచనలను స్పష్టంగా వ్యక్తం చేశారు.



## పేదప్రజల సీఎం సహాయం నిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే



గద్వాల నడిగడ్డ,అక్టోబర్ 10 (జనం సాక్షి)బీ జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గద్వాల మండలానికి చెందిన వివిధ గ్రామాలకు సంబంధించిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయం నిధి ద్వారా మంజూరైన చెక్కులను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.మొత్తం 18 మంది లబ్ధిదారులు 4 లక్షల 5 వేల రూపాయల ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ , జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు,మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్,జిల్లా సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు, నాయకులు అశోక్ రెడ్డి, లక్ష్మీకాంతారెడ్డి, పూడూరు శ్యామ్, కేశవరెడ్డి, నరేందర్ రెడ్డి, చంద్రశేఖర్, కురుమన్న మోహన్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,నారాయణ, కిట్టు, పూడూరు చిన్నయ్య, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికల అధికారిగా శంకరయ్య

నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10(జనం సాక్షి):ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పదవీకాలం ముగియడంతో నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ ఆదేశాలతో సహకార అధికారి శంకరాచార్య ను ఎన్నికల అధికారిగా నియమించారు. మహాజన సమావేశాన్ని కనీసం 21 రోజుల ముందస్తు నోటీసు ఈనెల 14న స్కిల్ డెవలప్మెంట్ సింగారం చౌరస్తాలో ఉదయం 11 గంటలకు నిర్వహించడానికి నిర్ణయించడం జరిగింది. ఈ సమావేశానికి 15 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నిక ఆఫీసు బేరర్లు అయిన చైర్మన్ వైస్ చైర్మన్ ట్రెజరర్ రాష్ట్ర కార్యవర్గ నాయకుల ఎన్నిక జరుగుతుందనీ తెలిపారు. రహస్య బ్యాలెట్ ద్వారా జరిగే ఎన్నికలకు ప్రతి సభ్యులు హాజరుకావాలని ఎన్నికల అధికారి శంకరాచారి ఒక ప్రకటనలో తెలిపారు.

## రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి

రాజాపూర్ (జనంసాక్షి) : క్షణికావేశంలో నియంత్రణ కోల్పోయి రైలు క్రిందపడి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శుక్రవారం రాజాపూర్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. షాద్ నగర్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ డి. మల్లేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం.. రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన గూని యాదయ్య అనే వ్యక్తి భార్యతో గొడవపడి క్షణికావేశంలో శుక్రవారం రాజపూర్ మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ సమీపంలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు యాదయ్యకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాల వల్ల కుటుంబాలు వీధిన పడాల్సిన పరిస్థితి వస్తోంది. మహబూబ్ నగర్ స్టేషన్ మాస్టర్ ప్రశాంత్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు షాద్ నగర్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ మల్లేశ్వర్ తెలిపారు.

## రిజర్వేషన్ల పై ప్రభుత్వ విధానం దురదృష్టకరం



నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10(జనం సాక్షి):బీసీ రిజర్వేషన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన విధానం దురదృష్టకరంగా ఉందని జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు మాజీ రాష్ట్ర ఓబీసీ నాయకులు కెంచె శ్రీనివాసు లు ఒక ప్రకటనలో విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఒకవేళ ఉంటే రాజ్యాంగ బద్ధంగా కోర్టుకు సరైన ప్రక్రియను అనుసరిస్తూ వాదనలు వినిపిస్తుడే నని కానీ చిత్త శుద్ధి లేదని అన్నారు. పార్టీ పరంగా 42 శాతం కేటాయిస్తూ ఎన్నికలు జరిపిస్తాము, బీసీలకు న్యాయం చేస్తాము ప్లాన్ బి పాటిస్తాము అనీ ముందే ప్రకటించాల్సిందని అన్నారు. గ్రామస్థాయిలో బీసీ నాయకులు పెద్ద మొత్తంలో ఎన్నికల ముందుండి బీసీ నాయకుల నోటి దగ్గరకు వచ్చినటువంటి బువ్వని దూరం చేసినట్టు వీరి ప్రవర్తన ఉందన్నారు. గ్రామస్థాయిలో ఎన్నికలు జరగక గ్రామాలలో ఎటువంటి అభివృద్ధి లేక ప్రజలు అనునిత్యం రకరకాల ఇబ్బందులు నీటికీ, కరెంటుకి, పారిశుద్ధ ఇబ్బందులను ఎన్నిటినో ఎదుర్కొనుచున్నారనీ అన్నారు. ప్రభుత్వానికి ఇటువంటి విషయాలను పట్టించుకోకుండా బీసీలకు న్యాయం చేయకుండా మేము ఇవ్వాలని అనుకున్నాము కోర్టు ఇవ్వలేదు అని కోర్టుపై ఇతర పార్టీపై సాకులు చూయించి ఎన్నికలను వాయిదా వేయించిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇటు ప్రజలు బీసీ నాయకులు ఎవరు కూడా హర్షించే స్థితిలో లేరన్నారు. ఇది ముమ్మాటికి ప్రభుత్వం యొక్క తప్పిదమే బీసీలను రాజకీయ పావులు గా మాత్రమే వాడుకోవాలని కాంగ్రెస్ పార్టీ చూస్తుందని విమర్శించారు. ఒకవేళ చిత్తశుద్ధి ఉంటే కోర్టు చెప్పేంతవరకు స్థానిక ఎన్నికలకు వెళ్లకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.అక్టోబర్ నెల వరకు ఎన్నికలు నిర్వహించా లని కోర్టు చెప్పినందుకు నిర్వహించడానికి సిద్ధంగా లేకపోతే ఇటువంటి ప్రక్రియను చేపట్టి అందరినీ మోసం చేసినట్టు తెలుస్తుందన్నారు. ఇటువంటి విధానాలు మానుకొని వెంబడే బీసీలకు న్యాయం జరిగేటట్టు వారికి రావలసిన వాటా ప్రకారం సుప్రీంకోర్టుకు వెళ్లైనా బీసీలకు న్యాయం జరిగేటట్టు ప్రభుత్వము చర్యలు తీసుకొని వెంటనే స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

# 108 అత్యవసర సేవలను వినియోగించుకోండి..

**మానవపాడు, అక్టోబర్ 10 (జనం సాక్షి )**

జీవీకే ఈఎంఆర్ఐ మానవపాడు మండల కేంద్రంలోని,108 అంబులెన్స్ ను గద్వాల్ జిల్లా మేనేజర్ డి.రత్నమయ్య శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ లో అంబులెన్స్ లోని వివిధ రకాల పరికరాలు మరియు వాటి పనితీరు మందులు మరియు రికార్డులను పరిశీలించడం జరిగింది. అత్యవసర వైద్య సేవలు కోసం 108 అంబులెన్స్ వాహనాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని మేనేజర్ రత్నమయ్య అన్నారు. అంబులెన్స్ కు ఫోన్ వచ్చిన 15 నిమిషాల లోపే స్పాట్ కు చేరుకుని దగ్గరలో ఉన్న ఆస్పత్రులకు చేర్చాలన్నారు.ఏదైనా పరికరాలు పని చేయకపోతే వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి అంబులెన్స్ లో ఉండేటట్లు సరిచూసుకోవాలని ఆయన పేర్కొన్నారు. కేసు వచ్చిన తక్షణమే 108,102 అంబులెన్సులు సంబంధిత ప్రదేశానికి చేరుకొని క్షతగాత్రులను దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని ఆయన పేర్కొన్నారు. అంబులెన్స్ సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉండాలని నాణ్యమైన వైద్యాన్ని అందించాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. మానవపాడు ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్ హేమా మానస మాట్లా డుతూ.. అంబులెన్స్ సిబ్బంది తక్షణమే స్పందిస్తారని మరియు సిబ్బంది బాధ్యతతో ఉంటారని ఈ సందర్భంగా తెలియజేశారు.డాక్టర్ హేమా మానస, చంద్రన్న, పార్మాసిస్ట్ తిరుమల రావు, అంబులెన్స్ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ రేణుక, పైలట్ దేవేందర్, సురేష్ పాల్గొన్నారు.



## అక్షయపాత్ర భోజనాన్ని రద్దు చేయాలి



జడ్చర్ల, అక్టోబర్ 10 (జనంసాక్షి): జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్న అక్షయపాత్ర భోజనాన్ని వెంటనే రద్దు చేయాలని డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని బాదేపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం అక్షయపాత్ర అందిస్తున్న మధ్యాహ్నం భోజనంలో ఓ విద్యార్థి తింటున్న అన్నంలో జెర్రీ రావడంతో శుక్రవారం డీఈవో ప్రవీణ్ కుమార్ పాఠశాలను సందర్శించారు. అక్షయపాత్ర భోజనాన్ని వెంటనే రద్దు చేయాలని డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డీఈఓకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ ప్రశాంత్ మాట్లాడుతూ జిల్లాలో కొన్ని రోజుల్లో నుంచి అనేక పాఠశాలలో అన్నంలో పురుగులు వస్తున్నాయని, వెంటనే అక్షయపాత్రను రద్దుచేసి గతంలో మధ్యాహ్న భోజనాన్ని అందించే విధంగా పాఠశాలలోనే వండి విద్యార్థులకు అందించాలని అన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు శ్రీనాథ్, డివైఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్ భాను ప్రసాద్ యాదవ్, నాయకులు ప్రవీణ్, జ్ఞానేశ్వర్, నర్సింలు, జాఫర్‌పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలు ప్రారంభం



నాగర్ కర్నూల్, అక్టోబర్ 10(జనంసాక్షి): స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించే జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలను నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ శుక్రవారం ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా 20 మండలాల్లో నిర్వహించిన అండర్ 14 కబడి బాలికలు, బాలుర మరియు అండర్ 17 వాలీబాల్ బాలికలు బాలుర స్కూల్ గేమ్స్‌లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేసిన విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు క్రీడా పోటీలు



దోహదపడతాయని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ అన్నారు. అండర్ 14 కబడ్డీ అండర్ 17 వాలీబాల్ క్రీడలను ఆయన ప్రారంభించి విద్యార్థులను పరిచయం చేసుకొని అభినందించారు. డిఇఓ విద్యార్థులతో కలిసి క్రీడల్లో పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకు వ్యాయామ ఉపాధ్యాయులు కృషి చేయాలని డిఇఓ సూచించారు. జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉమ్మడి జిల్లా రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభను కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి సీతారాం నాయక్, స్కూల్ గేమ్ సెక్రెటరీ పాండు, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు నిరంజన్ యాదవ్, వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటయ్య, మల్లయ్య, పాండు, వెంకటేష్, రాజన్ గౌడ్, రమేష్, మోహన్ లాల్, నరేందర్ నాయక్, బాలు తదితరులు పాల్గొన్నారనీ క్రీడా నిర్వాహణ కార్యదర్శి సామ రమేష్, తెలిపారు.



## ఎస్‌విఎస్ మెడికల్ కాలేజ్‌లో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం



మహబూబ్‌నగర్ బ్యూరో అక్టోబర్ 10(జనం సాక్షి ):ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా, ఎస్.వి.ఎస్. మెడికల్ కాలేజ్‌లోని సైకియాట్రీ విభాగం సేవలకు ప్రాప్యత విపత్తులు మరియు అత్యవసర పరిస్థితులలో మానసిక ఆరోగ్యం అనే అంశంపై ప్రభావవంతమైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమం హాస్పిటల్ పోర్టికోలో జరిగింది. డా. కె. అశోక్ రెడ్డి గ ప్రారంభించి, విపత్తులు, మహమ్మారులు, మానవతా సంక్షోభాల సమయంలో మానసిక ఆరోగ్య సేవల ప్రాముఖ్యతపై ఒక విలువైన ప్రసంగం ఇచ్చారు. ఇలాంటి పరిస్థితుల్లో వ్యక్తులు మరియు సమాజం ఎదుర్కొనే మానసిక భారం ఆందోళన, ఆత్మ వేదన, దుఃఖం, మరియు నైరాశ్యం గురించి వివరించారు. తక్షణ జోక్యం, సైకాలజికల్ ఫస్ట్ ఎయిడ్, సమాజాధారిత మానసిక ఆరోగ్య వ్యవస్థలను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ఆయన ప్రస్తావించారు. అలాగే, వైద్యవృత్తి నిపుణులు అత్యవసర సేవల్లో మానసిక ఆరోగ్య సేవలను అనుసంధానించి, ప్రభావిత వ్యక్తులకు సమయానికి సహాయం అందించాలన్నారు. కార్యక్రమంలోని ప్రధాన ఆకర్షణ నర్సింగ్ విద్యార్థులు ప్రదర్శించిన శక్తివంతమైన మైమ్ ప్రదర్శన. ఈ ప్రదర్శనలో విపత్తుల వల్ల మానసికంగా బాధపడుతున్న వ్యక్తుల ఆవేదన, పోరాటం, మరియు సహనాన్ని హృద్యంగా చూపించారు. భావప్రదర్శన మరియు సందేశాత్మకతతో నిండిన ఈ ప్రదర్శన ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. అదనంగా,సేవలకు ప్రాప్యత విపత్తులు మరియు అత్యవసర పరిస్థితులలో మానసిక ఆరోగ్యం అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించబడింది. ఎంబీబీఎస్, బీడీఎస్, మరియు నర్సింగ్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, మానసిక ఆరోగ్య సేవల ప్రాముఖ్యతపై ఆలోచనాత్మకమైన వ్యాసాలను సమర్పించారు. సైకియాట్రీ విభాగ అధ్యాపకులు కూడా ఒక లెక్చర్ సెషన్ నిర్వహించి, విపత్తుల మానసిక ప్రభావం, క్రైసిస్ ఇంటర్వెన్షన్ ప్రాముఖ్యత, మరియు అత్యవసర పరిస్థితుల్లో ఆరోగ్య నిపుణుల పాత్ర గురించి వివరణాత్మకంగా వివరించారు. మ్యానేజింగ్ డైరెక్టర్, ప్రిన్సిపల్, మెడికల్ సూపరింటెండెంట్, రెసిడెంట్ డైరెక్టర్ మరియు ఇతర సీనియర్ అధ్యాపకులు కూడా సభను ఉద్దేశించి ప్రసంగించి, మానసిక ఆరోగ్యంపై అవగాహన, ప్రచారం, మరియు సేవల ప్రాప్యతపై సంస్థ కట్టుబాటును పునరుద్ఘాటించారు. మానసిక ఆరోగ్య సంరక్షణ ప్రతి వ్యక్తికి హక్కు అనే సందేశంతో ముగిసింది. విపత్తులు మరియు అత్యవసర పరిస్థితుల సమయంలో సేవలకు ప్రాప్యత కల్పించడం జీవాలను కాపాడటమే కాక, ఒక దయతో కూడిన మరియు స్థైర్యవంతమైన సమాజ నిర్మాణానికి దారితీస్తుంది. ఎస్.వి.ఎస్. మెడికల్ కాలేజ్ సైకియాట్రీ విభాగం మానసిక ఆరోగ్య ప్రోత్సాహం, అవగాహన, మరియు సమాజ శ్రేయస్సు పట్ల తమ అంకితభావాన్ని మరోసారి వెల్లడించింది. ఈ సందర్భంగా ప్రముఖ అతిథులు డా. కె.జె. రెడ్డి (మ్యానేజింగ్ డైరెక్టర్), డా. కె.పి. జోషి (ప్రిన్సిపల్), డా. హరి ప్రసాద్ (మెడికల్ సూపరింటెండెంట్), శ్రీ రామ్ రెడ్డి (రెసిడెంట్ డైరెక్టర్), డా. కె. అశోక్ రెడ్డి (ప్రొఫెసర్ %డ% హెడ్, సైకియాట్రీ విభాగం), డా. వెంకట రాహుల్ (అసిస్టెంట్ ప్రొఫెసర్), డా. భార్గవ స్వరాజ్ (అసిస్టెంట్ ప్రొఫెసర్), మరియు డా. వనీల్ (సీనియర్ రెసిడెంట్) గారు ఇతర అధ్యాపకులు, పోస్ట్ గ్రాడ్యుయేట్ రెసిడెంట్లు మరియు అండర్‌గ్రాడ్యుయేట్ విద్యార్థులతో కలిసి పాల్గొన్నారు.

### ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం




ప్రస్తుతం సమాజంలో 365 రోజులు 24 గంటలు 24/7 ఏ మానవుడు మానసికంగా ఆరోగ్యంగా లేరు. ప్రతి ఒక్కరూ ఏదో రోజు ఏదో సమయంలో మానసిక ఆరోగ్యంతో బాధపడుతూ ఉంటారు. అని జిల్లా న్యాయ సేవా సమితి కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి ఇందిర మేడం అన్నారు. స్థానిక బ్రహ్మ మానసిక దివ్యాంగుల పాఠశాలలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసి, ఉచిత ఆరోగ్య వైద్య శిబిరంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన తల్లిదండ్రులకు పిల్లలు ఆరోగ్య సమస్యల గురించి సలహాలు ఇవ్వడం జరిగింది. జిల్లా సంక్షేమ అధికారి జరీనాబేగం మాట్లాడుతూ మానసిక దివ్యాంగులకు అందరికీ UDID కార్డులు మరియు ఇతర అవసరాలు ఉన్నవారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి అన్నారు. అదనపు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ శశికాంత్, డాక్టర్ అనిల్ రాజ్ సైకాలజిస్ట్ వైద్య నిపుణులు, డాక్టర్ కమ్లి చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రమేష్ కృష్ణ, పాలమూరు యూనివర్సిటీ ఎం . ఎస్. డబ్ల్యూ డిపార్ట్మెంట్ హెచ్ఓడి మాధురి మేడం, సీనియర్ సిటిజన్ ఫోరం కార్యదర్శి బాలయ్య నాగభూషణం, బ్రహ్మ మానసిక దివ్యాంగుల ప్రత్యేక పాఠశాల వ్యవస్థాపకులు శ్రీ గన్నోజి చంద్రశేఖర్ పిల్లల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పిల్లలకు పండ్లు ఇవ్వడం జరిగింది. పౌచులను బహుమతిగా ప్రధానం చేయడం అయినది.

## పీర్ల సొమ్మును కాజేసి కటకటాల పాలైన యువకులు

### పీర్ల చావిడి లో దొంగతనం కేసును చేదించిన పోలీసులు

### దొంగతనం చేసిన వ్యక్తే ఫిర్యాదు చేసిన వైనం

### జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

చిన్నంబావి/ వనపర్తి అక్టోబర్ 10 జనం సాక్షి : వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం బెక్కెం గ్రామంలో గత నాలుగు రోజుల క్రితం పీర్ల చావిడిలో దొంగతనం జరిగిందని గ్రామస్తులు పోలీసులకు తెలియజేశారు. నేరస్తులు తేదీ 21.9.2025 అమావాస్య రోజున మధ్య రాత్రి పీర్ల చావిడి వున్న తాళం తీసి చెక్కపేట్ట లో కట్టి ఉంచిన పీర్లను మరియు వెండి ఆభరణాలను దొంగిలించి ఫిర్యాదారుడు / నేరస్తుడి కారులో పెట్టుకొని, అనంతరం పీర్ల చావిడి కి తాళం వేసి పాషా అడ్డకల్ మండలం కందూర్ లో ఉన్న తన ఇంటిలో పెట్టుకున్నాడు. మరలవారు దొంగతనం చేసిన విషయము గ్రామస్తులకు ఎవరికి తెలియకపోవడంతో ఎలాగైనా గ్రామస్తులు తెలియజేయాలని తేదీ 7.10.2025 రోజున తెల్లవారుజామున అందాజా రెండున్నర గంటల సమయంలో నేరస్తులు కలిసి తాళం తీసి పీర్ల చావిడిలో వస్తువులను చిందరవందర చేసి సీసీ కెమెరాలు పగలగొట్టి పోలీసు కుక్కలు గుర్తు పట్టకుండా ఉండాలని పీర్లదావిడిమందు ముందే తెచ్చుకున్న కారం పొడిని చల్లి అటు నుంచి ఇంటికి వెళ్ళిపోయి ఎవరికి అనుమానం రాకుండా పీర్ల చావిడ్లో దొంగతనం జరిగిందని పోలీసు వారికి తప్పుడు దరఖాస్తు ఇచ్చినారు. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు వెంటనే వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపి పాషా అతని స్నేహితులను మరియు గ్రామంలోని ఇతర పీర్లు పెట్టె వారిని, కొంత మంది గ్రామస్తులను వివిధ కోణాల్లో తమదైన శైలిలో విచారణ చేయగా నేరస్థుడు పాషా పై అనుమానం రాగా వారిని విచారించగా వారు నేరం చేసినట్టు ఒప్పుకోవడం జరిగింది. తరువాత అతని వద్ద దొంగిలించిన సొత్తును స్వాధీనపరుచుకొని, అరెస్టు చేయడమైనది. ఈరోజు రిమాండ్ కు తరలించడం జరుగుతుంది. నేరస్తుల వివరాలు A1) షామీర్ పాషా, A2) మందాడి శివకృష్ణ, A3) వనమల మురళీధర్, A4) అనుకలి మహేష్, అందరిది బెక్కెం గ్రామం, చిన్నంబావి మండలం. ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ చూపిన వనపర్తి సీఐ, కృష్ణయ్య, సిసిఎస్ ఎస్సైలు రామరాజు, జయన్న, చిన్నంబావి ఎస్సై జగన్ మోహన్, వనపర్తి పట్టణ 2వ ఎస్సై శశిధర్, క్లూస్ టీం ఎస్సై రవి సాగర్, పోలీసు సిబ్బందిని ఎస్పీ రావుల గిరిధర్ క్యాష్ రివార్డ్ అందజేసి ప్రత్యేకంగా అబినధించారు. నేరస్తుని నుండి స్వాదీనం చేసుకున్న వెండి ఆభరణాలు, ఇత్తడి పీర్లు, 9.310 కిలోల వెండి, 13.680 కిలోల ఇత్తడి, ఆల్టో కారు బజాజ్ డిస్కవరీబైక్ వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

## వైద్య విద్యార్థినికి ఆర్థిక చేయూత

### విద్యా నిధి నుంచి 25,000/- రూపాయలు ప్రకటించిన ఎమ్మెల్యే

### దాతలు ముందుకు రావాలని ఎమ్మెల్యే పిలుపు

మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్10 (జనం సాక్షి ): మెడికల్ కాలేజీ లో ప్రవేశం పొంది, ఫీజు చెల్లించలేని దీనస్థితిలో ఉన్న మహబూబ్ నగర్ నియోజకవర్గం లోని మాచన్ పల్లి తండాకు చెందిన వర్షానాయక్, కమలమ్మల కుమార్తె కె.రాజేశ్వరికి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అండగా నిలిచారు. రాజేశ్వరి నీట్ ఎంట్రెన్స్ టెస్ట్ లో 6526వ ర్యాంకును సాధించి, మహేశ్వరం ప్రభుత్వ మెడికల్ కాలేజీ లో రెండవ విడుత ద్వారా ఎంబిబిఎస్ లో సీటు పొంది, ఫీజు చెల్లించలేని దీనస్థితిలో ఉన్నారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల సహాకారంతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆమె కలిసింది. తాను ప్రభుత్వ గుండుమాల్ మాడల్ కళాశాలలో ఇంటర్ చదివానని, తనకు ఇంటర్మీడియట్ లో 969 మార్కులు వచ్చాయని, మంచిగా చదువుకొని పేదలకు సేవ చేయాలనే కోరిక ఉందని ఎమ్మెల్యే తెలిపింది. తన ఇంటి ఆర్థిక పరిస్థితి బాగా లేదని తన తండ్రి వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడని ఎమ్మెల్యే వివరించారు, ఎమ్మెల్యే వెంటనే స్పందించి, విద్యా నిధి నుంచి 25 వేల రూపాయలను ఆమెకు అందిస్తానని హామీ ఇచ్చారు. ఇలాంటి సరస్వతి పుత్రకలను ప్రొత్సహించేందుకు దాతలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థిని ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు వినోద్ కుమార్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మోతీలాల్, నాయకులు హరికిషన్,జిఎంఆర్, రవీందర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.